ANDHRA JYOTI, Vijayawada Regd No H 543
ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone: 4343

చందా రేట్లు

	పేటెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2.

సంపుటి 9 : సంచిక 24 | విజయవాడ, జులై 24, 1968 బుధవారం | 6 పేజీలు : 12 పైసలు

పాము విషానికి విరుగుడు

న్యూఢిల్లీ, జులై 23—మధ్య ఆసియా ఎడారులలో లభించే ఒకరకం పెద్ద బల్లులు మహా భయంకరమైన త్రాచుపాము విషానికైనా తట్టుకోగలవని పరిశోధనలలో తేలింది. నాలుగు వేల మందిని చంపగల త్రాచుపాముల విషాన్ని ఈ బల్లులకు ఎక్కించగా వాటికి చీమ కుట్టినట్టు కూడా లేదట. ఈ పరిశోధనలు ఫలిస్తే విషసర్పాల కాటుకు విరుగుడు రాగల మందు ఈ బల్లుల నుంచి తయారు కాగలదు.

"ఇండియాపట్ల రష్యా విధానంలో మార్పు వాస్తవం"

ఈ విషయమై యథార్థాన్ని ప్రభుత్వం మరుగుపరచడం గర్హనీయమని విమర్శ

పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాకు సోవియెట్ నిర్ణయంపై రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, జులై 23—

ఇండియా పట్ల సోవియెట్ విధానంలో మార్పు వాస్తవమైనదని, పాకిస్తాన్‌కు సోవియెట్ ఆయుధాల సప్లయి విషయమై రాజ్యసభలో నేడు చర్చను ప్రారంభిస్తూ నామినేట్ సభ్యుడు శ్రీ ఎం. ఎన్. కౌల్ అన్నారు.

పాకిస్తాన్‌కు చేరుతున్న ఈ సప్లయి మొత్తాన్ని గురించి సమాచారం సేకరించడంలో ప్రస్తుతం ఇండియా మిక్కిలి జాగరూకతతో వుండాలని ఆయన సూచించారు.

పాకిస్తాన్‌కు ఆయుధాలను సప్లయి చేయాలన్న సోవియెట్ ప్రభుత్వం నిర్ణయం వల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితిని గురించి, ఈ విషయంలో భారత ప్రభుత్వం వైఖరిని గురించి పరిశీలించాలని కోరుతూ శ్రీ కౌల్ తీర్మానం ప్రతిపాదించారు.

సమితికో కాశ్మీర్ విషయంలో వీటోను వినియోగించడం ద్వారా రష్యా ఇదివరలో మనకు చేస్తూ వచ్చిన సహాయాన్ని "కడచిన మంచి రోజులలో" భారత-రష్యాల మైత్రిని గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

ముఖ్య రంగాలలో సోవియెట్ యూనియన్ ఆర్థిక సహాయం చేసిందని కూడా ఆయన చెప్పారు.

ఇండియాపట్ల సోవియెట్ విధానంలో మార్పు 1965 లోనే మొదలైనదని, ప్రజలకు, పార్లమెంటుకు ఈ మార్పును గురించి అప్పుడే చెప్పివుంటే ఇంత విస్మయం కలిగేదికాదని ఆయన అన్నారు.

అమెరికా, బ్రిటన్‌లు ఆర్థిక సహాయం చేయని తరుణంలో రష్యా ఇండియాకు అట్టి సహాయం చేసిందని, రష్యా సప్లయి చేసిన ఆయుధాలు 1965 లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో మనకు ఎంతో ఉపయోగపడ్డాయని ఆయన అన్నారు.

ఈ విషయాలన్నింటిని గమనించి, ఈ కొత్త పరిణామం విషయంలో ఎటూ మొగ్గుచూపని, ఉద్రేకాలు సృష్టించని సమ్యక్ నిర్ణయాన్ని గైకొనాలని శ్రీ కౌల్ సూచించారు.

తాష్కెంట్‌లో "రాష్ట్రమైన ఒత్తిడి" లేనప్పటికి, తాను దృఢ నిర్ణయం గైకొంటే సోవియెట్ యూనియన్ సమర్థించదని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి భావించారని శ్రీ కౌల్ అన్నారు.

సోవియెట్ యూనియన్ పాకిస్తాన్‌కు హెలికాప్టర్లను సప్లయి చేసినప్పుడే ప్రభుత్వం తన ఉద్దేశ్యాన్ని తెలియజేసి వుండవలసిందని, ప్రభుత్వం అప్పుడు సంకోచించినదని ఆయన అన్నారు.

సోవియెట్ యూనియన్‌తో తన సంబంధాలను ఏవో ఉద్దేశ్యాలతో గాక, "వాస్తవ దృక్పథం"కు అనుగుణంగా ఏర్పాటు చేసుకొనాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

తాష్కెంట్ అనేది ఇండియా, పాకిస్తాన్ వ్యవహారాలలోనికి పెద్ద రాజ్యం తలదూర్చడమేనని ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌కు ఆయుధాలను సప్లయి చేయాలని రష్యా నిర్ణయించడం విపరీతకరమని శ్రీ మోహన్ ధారియా (కాంగ్రెసు) అన్నారు.

రష్యా తన విధానాన్ని మార్చుకొనడానికి ముందు, ఇండియాపై పాకిస్తాన్ దురాక్రమణ విషయాన్ని, అమెరికా హామీలకు విరుద్ధంగా అది మనపై అమెరికా ఆయుధాలు ప్రయోగించిన విషయాన్ని పరిశీలించి వుండవలసిందని ఆయన అన్నారు.

అయితే, ఇండియా ఇటువంటి విషయాలలో రష్యాతోగాని, అమెరికాతోగాని, ఏ ఇతర దేశంతోగాని విరోధం పెట్టుకొనరాదని, అన్ని దేశాలతోను సత్సంబంధాలు పెట్టుకొనడానికే ప్రయత్నించాలని శ్రీ ధారియా సూచించారు.

తమిళనాడులో మూతపడిన మరి 14 జౌళిమిల్లుల వ్యవహారాలను గురించిదర్యాప్తు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థనపై కేంద్రం కొత్తగా రెండు కమిటీలను నియమించినట్టు మద్రాసు వార్త.

మొన్న తాష్కెంట్ వెళ్ళినప్పుడు శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి శాశ్వతంగా కన్నుమూసిన భవనాన్ని రాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్ సందర్శించారు. అక్కడవున్న శ్రీ శాస్త్రి విగ్రహాన్ని రాష్ట్రపతి తిలకిస్తున్నారు

శ్రీ జాకిర్ హుస్సేన్ హైదరాబాద్ రాక

విమానాశ్రయంలో రాష్ట్రపతికి ఆంధ్ర రాజధాని పౌరుల అఖండ స్వాగతం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 23—

రెండు రోజుల పర్యటనకై నేడు ఇక్కడకు వచ్చిన రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్‌కు బేగంపేట విమానాశ్రయంలో ఘనమైన స్వాగతం ఇచ్చారు.

విమానాశ్రయంనుంచి రాజభవనంవరకు గల అరుదైన మార్గం పొడవున రెండు వైపుల బారులుతీరిన ప్రజాసమూహం తీవ్ర హర్షధ్వానాలతో రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. వారిలో స్కూల్‌పిల్లలుకూడా వున్నారు.

రాష్ట్రపతిని, ఆయన బృందాన్ని కొనివచ్చిన వైమానిక దళానికిచెందిన ప్రత్యేక విమానం "రాజహంస" అనుకొన్న సమయానికి సరిగా ఉదయం 10.25 నిమిషాలకు బేగంపేట విమానాశ్రయంలో దిగింది.

తెల్లటి ఖద్దరు దుస్తులలో ఘనుడుగాంచిన హస్తాలతో రాష్ట్రపతి విమానం నుంచి క్రిందకుదిగగానే రాష్ట్రగవర్నర్ శ్రీ బందూఖాయ్ దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మేయర్ శ్రీకొండారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు, ఇతర సైనిక దళాల ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు స్వాగతం చెప్పారు.

విమానం నుంచి దిగగానే గవర్నర్, ముఖ్యమంత్రి, మేయర్ రాష్ట్రపతిని పుష్పమాలాలంకృతుని చేశారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజును పరిచయంచేసిన తర్వాత ముఖ్యమంత్రి ప్రత్యేకంగా నిర్మించిన షామియానాకు రాష్ట్రపతిని తోడ్కొని వెళ్ళారు.

శాసనసభ స్పీకర్ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి, శాసనమండలి అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి, మంత్రులు, లెజిస్లేటర్స్, సర్వీస్ కమిషన్ చైర్మన్ శ్రీ సుబ్బారావు, మునిసిపల్ కార్పొరేటర్లు, ఈ షామియానాలో వున్నారు.

పరిచయాల కార్యక్రమం ముగిసిన తర్వాత రాష్ట్రపతి, గవర్నర్‌తో కలసి రాజ్‌భవన్‌కు కారులో వెళ్ళారు.

మేజర్ జనరల్ మొయిత్రా, ఎయిర్ కమ్మోడోర్ రామచంద్రన్, ఏరియా కమాండర్ బ్రిగేడియర్ షెరిన్, గ్రూప్ కెప్టెన్ నాయర్, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శివకుమార్‌లాల్, స్పెషల్ బ్రాంచ్ డి. జి. పి. జయరామన్, సిటీ పోలీసు కమిషనర్ కళ్యాణరావు ప్రభృతులు కూడా రాష్ట్రపతికి స్వాగతమిచ్చిన వారిలో వున్నారు.

రాష్ట్రపతి రేపు సాయంత్రం 4.30,6.30 గంటలమధ్య సాలార్‌జంగ్ మ్యూజియం నూతన భవనానికి ప్రారంభోత్సవంచేస్తారు. గురువారం ఉదయం 8.30 గంటలకు ఢిల్లీ వెడతారు.

లోకంతీరు

"ఏడువందల కథలు వ్రాసిన గోవిందం గారిని సన్మానిస్తున్నారు సరే! మా పేటలో తొమ్మిదివందల పైచిలుకు వ్రాసిన గోపాలం గారి సన్మానేమిటి

ఆంధ్రప్రదేశ్‌కు మరొక ఎరువుల ఫ్యాక్టరీ

బొగ్గు ఆధారంగా నెలకొల్పే విషయమై నివేదికను సిద్ధం చేసినట్టు మెహతా వెల్లడి

న్యూఢిల్లీ, జులై 23—

ఆంధ్రప్రదేశ్‌లో బొగ్గు ఆధారంగా ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ప్రాజెక్టు నివేదికను రూపొందించినట్టు నేడు రాజ్యసభలో పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ అశోక మెహతా తెలియజేశారు.

ఇదేపద్ధతులలో మధ్యప్రదేశ్‌లోని కొర్బా వద్ద ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీని స్థాపించడం లాభదాయకమో కాదో అన్న సమస్యగురించి భారత సంస్థ పరిశీలిస్తున్నట్టు ఆయన చెప్పారు.

శ్రీ ఎ. జి. కులకర్ణి అడిగిన ప్రశ్నకు శ్రీ మెహతా సమాధానమిస్తూ, ఎరువుల ఫ్యాక్టరీలకు కావలసిన ముడిసరకులలో దాదాపు అన్నింటిని వినియోగించడం ప్రభుత్వం విధానమని చెప్పారు.

విదేశాలనుంచి దిగుమతి చేసుకొనే అమోనియాను ప్రత్యేకమైన కేసులలోనే వినియోగించవలసి వుంటుందని ఆయన అన్నారు.

పబ్లిక్ రంగంలో స్థాపించదలచిన ఎరువుల ఫ్యాక్టరీలు దేశపు ముడి సరకులపై ఆధారపడగలవని, అవి దేశీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వినియోగించుకొనగలవని ఆయన విశదీకరించారు.

ప్రస్తుతం నిర్మాణంలోవున్న అయిదు పబ్లిక్ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలతోపాటు మరి మూడింటినికూడా ఆమోదించినట్టు ఆయన తెలియజేశారు.

అయిదు కొత్త ఎరువుల ఫ్యాక్టరీలను స్థాపించే ప్రతిపాదనను ప్రభుత్వంపరిశీలిస్తున్నది. అవి ఆర్థికంగా లాభదాయకమైన ప్రదేశాలలో నెలకొనగలవని శ్రీ మెహతా చెప్పారు.

ఎన్నికల చట్టాల పునఃపరిశీలన సమస్య

చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ వివరణ

ఉదకమండలంలో జరిగే సమావేశంలో ముసాయిదా బిల్లు సమర్పించనున్నట్టు వెల్లడి

శ్రీనగర్, జులై 23—

దేశానికి చెందిన మొత్తం ఎన్నికల చట్టాన్ని పునఃపరిశీలించే సమస్య పరిశీలనలో వున్నట్టు చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ ఎస్. పి. సేన్ వర్మ నేడిక్కడ చెప్పారు.

సెప్టెంబర్ మొదటి వారంలో ఉదకమండలంలో జరగనున్న రాష్ట్రాల చీఫ్ ఎలెక్టొరల్ ఆఫీసర్ల సమావేశంలో, తన సిఫారసులను ముసాయిదా బిల్లురూపంలో సమర్పించగలనని శ్రీ సేన్‌వర్మ నేడు పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

కాల పరిస్థితులు మారుతున్నకొలదీ, ఎన్నికల చట్టాలను మార్చుచేయడం అనివార్యంగా ఏర్పడినదని శ్రీ సేన్‌వర్మ వివరించారు.

29 నపిసిసి కార్యవర్గ సమావేశం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, జులై 23— సంస్థ వ్యవహారాలను గురించి చర్చించడానికి ఈ నెల 29వ తేదీన హైదరాబాద్‌లో పి. సి. సి. కొత్త కార్యవర్గం సమావేశం జరుగుతుందని అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకట రత్నం నేడు ప్రకటించారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గంలో అమ్మం డి.సి.సి. అధ్యక్షుడు శ్రీ లక్కినేని నరసయ్యను కూడా చేర్చినట్టు ముఖ్యమంత్రి నేడు చెప్పారు.

దీనితో కార్యవర్గం సంఖ్య 33 అయింది.

ఇజ్రాయెలీ విమానం అడ్డగింత

బలవంతంగా ఆల్జీర్స్‌లో దింపివేత

జెనీవా, జులై 23— రోమ్‌నుంచి జెనీవా వెడుతున్న ఒక ఇజ్రాయెలీ బోయింగ్ 77 విమానాన్ని మధ్యధరా సముద్ర ప్రాంతంలో అడ్డగించి, నేటి ఉదయం ఆల్జీర్స్ విమానాశ్రయంలో బలవంతంగా దింపివేశారు.

ఈ విమానంలో 38 మంది ప్రయాణీకులు, పది మంది సిబ్బంది వున్నారు.

ఈ విమానాన్ని దారి తప్పించి, ఆల్జీర్స్‌లో దింపుతున్నట్టు రేడియో ద్వారా ఈ అడ్డగింపు సమాచారం రోమ్, ఏథెన్స్‌లకు చేరింది.

భారత కాలమానం ప్రకారం నేటి ఉదయం 4.05 నిమిషాలకు రోమ్‌నుంచి బయలుదేరిన ఈ విమానం రెండున్నర గంటల తర్వాత ఆల్జీర్స్‌లో దిగింది.

న్యూఢిల్లీ, జులై 23— ఇతర దేశాలతో స్నేహంగా వుండగోరిన మేరకు ఇండియా పట్ల సోవియెట్ విధానంలో మార్పు వున్నదని ప్రధాని గాంధి నిన్న లోకసభలో చెప్పారు.

హైదరాబాద్‌లో తిరిగి రెండువర్గాల సంఘర్షణ

చార్మినార్ సమీపంలో అల్లరిమూకపై పోలీసుల లాఠీఛార్జి: 66 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 23—

హైదరాబాద్‌లో పత్తర్‌ఘట్టీ వద్ద కబ్లికమల్ సమీపంలో నిన్న రాత్రి ఒక ఊరేగింపు సందర్భంగా ఇరువర్గాల వారి మధ్య తిరిగి సంఘర్షణలు జరిగాయి.

ఈ సందర్భంగా పోలీసులు 20 మందిని అరెస్టు చేశారు.

సంఘర్షణ సమయంలో ఒక స్కూటర్‌కు అల్లరిమూక నిప్పుపెట్టారు. దాని సమీపంలోని ఒక సైకిల్‌కు కూడా నష్టం సంభవించింది.

అల్లర్లు జరగడంచూసి పర్యటకులు భయభ్రాంతులై తమ దుకాణాలను మూసివేశారు. కాని కొన్ని దుకాణాల ముందు రాళ్ళు రువ్వారు, కొత్తవంతెన వద్ద అపురూపమైన దీపస్తంభం గాజు చిమ్నీని దుండగులు పగులగొట్టారు.

నగరంలో అక్కడక్కడ రాళ్ళు రువ్విన సంఘటనలు గురించి ఇహర్మి నగర్‌లోని పోలీస్ కేంద్రానికి సమాచారం అందింది.

మొఘల్‌పురా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో కూడా అల్లర్లు జరిగాయి. ఈ ప్రాంతంలో సంఘర్షణలకు దిగిన ఇరువర్గాల వారిని పోలీసులు విడదీశారు. కర్రలను ఉపయోగించిన నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు.

పోలీసు అధికారులు జాగరూకతతో వ్యవహరించి శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలను గైకొనడం వల్ల రాత్రి ఒంటిగంటకు పరిస్థితి అదుపులోకి వచ్చింది.

నాలుగు డివిజన్లలోని రెండింటిలో పోలీసులు నిషేధపుటుత్తర్వులను అమలుచేశారు. ఆ రెండు డివిజన్లు నగరంలో సగం జనాభా వుంటున్న చార్మినార్, సుల్తాన్ బజార్ ప్రాంతాలు.

నేటి మధ్యాహ్నం 37 మందిని అరెస్టు చేయడంతో మొత్తం అరెస్టయిన వారి సంఖ్య 66 కు పెరిగింది. నేటి మధ్యాహ్నం ఒక గుడిసెకు నిప్పు అంటించారు.

శ్మశాన వాటికకు వెడుతున్న ఒక ఊరేగింపుపై రాళ్ళు రువ్వడం ప్రారంభించిన అల్లరిమూకను చెదరగొట్టడానికి చార్మినార్ సమీపంలో నేడు పోలీసులు లాఠీఛార్జి చేశారు.

ఒక హోటల్ కిటికీ అద్దాలను కూడా పగలగొట్టారు. గూండాలు ఊరేగింపుపై యాసిడ్ సీసాలనువిసిరారు. 17 మంది గాయపడినట్టు తెలుస్తున్నది.

రెండు రోజుల క్రితం మహంకాళి ఊరేగింపు (దోనాల పండుగ ఊరేగింపు)పై కొందరు సంఘ విద్రోహ శక్తులు రాళ్ళు రువ్వగా ఈ అల్లర్లు ప్రారంభమైనట్టు తెలుస్తున్నది.

నదీ జలాలపై రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం

న్యూఢిల్లీ, జులై 23—అంతర్ రాష్ట్ర నదీజలాల వివాదపట్టాన్ని (1956) సవరించే బిల్లును పార్లమెంట్‌లో కొంది రోజులలోనే ప్రవేశపెడుతున్నట్టు నేడు రాజ్యసభలో ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తెలియజేశారు.

ఈ సవరణ బిల్లు ప్రకారం చట్టంలో సూచించిన విధంగా ఒక్కరికిబదులు ముగ్గురు జడ్జీలతో ట్రిబ్యునల్ ఏర్పాటవుతుంది.

ఈ ట్రిబ్యునల్‌కు జడ్జీల పేర్లను సూచించవలసిందిగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరవచ్చునని డాక్టర్ రావు చెప్పారు.

రైల్వేల రవాణాలో పెద్దగా తిండిగింజల నష్టం

న్యూఢిల్లీ, జులై 23— పశ్చిమ బెంగాల్‌కు ఓపెన్ వ్యాగన్‌లలో గోధుమను రవాణా చేసి, 900 టన్నుల ఆహార ధాన్యాలను నష్టపరచినందుకు నేడు లోకసభలో రైల్వే మంత్రిత్వ శాఖను పలువురు సభ్యులు తీవ్రంగా దుయ్యబట్టారు.

భారత ఆహార వాణిజ్య సంస్థ పంపగోరిన గోధుమను ఓపెన్ వ్యాగన్‌లలో ఎందుకు రవాణాచేయవలసి వచ్చిందో సభ్యులకు వివరించడంలో రైల్వేల మంత్రి శ్రీ సి. ఎం. పూనాచా తికమక పడవలసి వచ్చింది.

శ్రీ బాస్ పాయ్, తదితరులు అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబుచెబుతూ, ఈ సంవత్సరం మే, జూన్ మాసాలలో పంజాబ్ నుంచి వివిధ ప్రదేశాలకు మున్నెన్నడు లేనత అధికమైన మొత్తంలో ఆహార ధ్యాలను రవాణా చేయవలసి వచ్చినందు రైల్వేలు చిక్కులలో పడిపోయాయ తెలిపారు.

ఆహారధ్యాలలో కొంత మొత్తాన్ని ఓపెన్ వగన్‌ల ద్వారా రవాణా చేసే సాహసత్యానికి రైల్వేలు దిగవలసి వచ్చింద. కాని, దేశమంతటికి ఎన్నెండలక్షల టన్నుల ఆహార ధాన్యాలను రవాణా చేయగా, అందులో 900 టన్నులుమాత్రమే లేదా వగైరాలవల్ల పాడైపోయాయని మంత్రి చెప్పారు.

తోలు రైల్వేల సహాయ మంత్రి శ్రీ పరిశ ఘోష్ ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ కూలీల కొరత హెచ్చుగా వుంది, దిగుమతి చేసికొనవలసిన ప్రదేశాలలో రెండు వ్యాగన్‌లను హెచ్చు కాలంపాటు అవుదల చేయవలసి వస్తున్నందున రైల్వేలు పెద్ద చిక్కును ఎదుర్కొనవలసి వస్తున్నదని తెలిపారు.

శ్రీ పూనాచా మరొకప్రశ్నకు బదులు చెబుతూ, ఫుడ్ కార్పొరేషన్ మూతగల వ్యాగన్‌లకోసం ఇండెంట్ పంపినదని, అయితే అట్టి వ్యాగన్‌లు తగినన్ని లేవని చెప్పగా, ఓపెన్ వ్యాగన్‌లలో కొంత భాగాన్ని రవాణా చేయడానికి అది ఒప్పుకున్నదని చెప్పారు.

దేశమంతట లేదా వగైరాల కారణాల మూలంగా మొత్తం 1900 టన్నుల ఆహార ధాన్యాలు నష్టమైనవని మంత్రి తెలియజేశారు.





1968 జులై 24 బుధవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ బహుళ చతుర్దశి
చతుర్దశి : సా॥ 4.23 పునర్వసు : పూర్తి
వర్జ్యం : సా॥ 5.18 నుంచి 7.01 వరకు

• • •

1968 జులై 25 గురువారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ అమావాస్య
అమావాస్య : సా॥ 5.19 పుష్యమి : ఉ॥ 6.12
వర్జ్యం : వ॥ 2.39 నుంచి 4.20 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఇండియా, రష్యా

పాకిస్తాన్‌కు సోవియెట్ రష్యా ఆయుధ సహాయం మన దేశ భద్రతకు ప్రమాదకరమన్న విషయంలో అభిప్రాయభేదానికి తావే మున్నది? ఈ సహాయం ఫలితంగా పాకిస్తాన్ మరింత దురహంకారపూరితం కాగలదనడంలో గాని, ఇండియా పట్ల కయ్యానికి కాలుదువ్వే దాని విద్వేష ప్రవృత్తి మరింత అధికం కాగలదనడంలో గాని అనుమాన మేమున్నది?

అందువల్లనే, మొన్న ఈ సమస్యపై లోకసభలో చర్చ జరిగినప్పుడు ప్రధాని, ఉప ప్రధాని, వివిధ ప్రతిపక్షాల నాయకులు - మితవాద కమ్యూనిస్టులతో సహా - తమ ఆందోళనను వ్యక్తంచేశారు. కొందరు సభ్యులు ఆవేశాన్ని కూడా ప్రదర్శించారు. మరి కొందరు రష్యా నిర్ణయం పట్ల పార్లమెంటు విచారాన్ని వ్యక్తం చేయాలని సూచించగా, ఇంకా కొందరు ప్రభుత్వ విదేశాంగ విధానమే విఫలమైనదని ఆరోపిస్తూ దాన్ని అభిశంసించాలని ప్రయత్నించారు.

రష్యానిర్ణయం అసంతృప్తి కలిగించడంలోగాని, ఆగ్రహం కలిగించడంలో గాని ఆశ్చర్యంగాని, అసహజంగాని లేదు

నిన్న మొన్నటివరకు సోవియెట్ రష్యా మనపట్ల ప్రత్యేకాభిమానాన్ని ప్రదర్శించినట్టు కనిపించింది కాశ్మీర్ విషయంలో మనవైఖరిని అది నిర్ద్వంద్వంగా బలపరచింది పాకిస్తాన్ అభివృద్ధి నిరోధక విధానాలపట్ల అది అసంతుష్టిని, ఆగ్రహాన్ని ప్రదర్శించింది కూడా.

అలాంటి సోవియెట్ యూనియన్ మనపై లోగడ మూడుసార్లు దాడిచేసిన పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేయడం బాధాకరమే నన్నదంలో సందేహమేమున్నది?

కావి, మనతో స్నేహంగా వున్న దేశం మరొక దేశంతో మిత్రత్వం నెరపరాదని చెప్పే హక్కు మనకు వున్నదా? రష్యా మైత్రి మనకే పరిమితమై వుండాలని చెప్పే అధికారం మనకు వున్నదా? "నాతో మిత్రత్వం నెరపాలంటే, నా శత్రువు లందరితో నీవు కూడా విరోధంగానే వుండా" లని చెప్పడం వ్యక్తుల విషయంలో చెల్లుతుందేమో కాని, దేశాల విషయంలో ఇది సాధ్యమా? అలాంటి వైఖరిని అవలంబిస్తే, ఇక మనకు ప్రపంచంలో మిత్రరాజ్యమనేది మిగులుతుందా? ఇది విశాలదృష్టి కాగలదా?

సోవియెట్ రష్యా అలాంటి నిర్ణయానికి రావడం మన విదేశాంగ నీతి వైఫల్యమని పార్లమెంటులో కొందరు సభ్యులు అరోపించారు ఇందులో ఇండియా ప్రభుత్వం బాధ్యత ఏమున్నది? ఒక దేశం — రష్యావంటి అగ్రరాజ్యం — ఫలానా పని చేయాలని, చేయరాదని మనం ఆదేశించగలమా? అలా ఆదేశించడం లేదా సూచించడం దాని ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనడం కాదా? ఇదే పనిని ఏదైనా దేశం చేస్తే మనం సహించగలమా? ఒక విదేశం మరొకదేశంతో మిత్రత్వం నెరపినా, శత్రుత్వం తెచ్చుకున్నా అది మన విదేశాంగ విధాన వైఫల్యమనడంలో పస లేదు. కాకపోతే, రష్యా వైఖరిలో మార్పును మన ప్రభుత్వం ముందుగా పసిగట్టకలిగిందా? లేదా? ఆ మార్పును నిరోధించడానికి ఏమైనా ప్రయత్నం చేసిందా? లేదా? అన్నవి పరిశీలనాంశాలు.

రాజకీయరంగంలో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు వుండరనేది లోకవిదితం. దేశాల మధ్య మిత్రత్వాలు, శత్రుత్వాలు తాత్కాలికమైనవి. ఇందుకు ఇండియా-చైనా సంబంధాలు, చైనా-ఇండొనీసియా మిత్రత్వం ఉదాహరణలు

పాకిస్తాన్‌తో కొంతకాలం ఉద్రిక్తపూరితమైన సంబంధాలు కలిగివున్న సోవియెట్ యూనియన్ మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా—తన శ్రేయస్సు దృష్ట్యా—దానితో చెలిమి కావాలనుకున్నది. అందుకు ఎరగా ఆయుధ సహాయం చేయదలచింది దీన్నికాదనే హక్కు మనకు ఏమివున్నది?

అయితే, రష్యా నిర్ణయం వల్ల ఏర్పడగల పరిణామాలను, మన ఆందోళనను దానికి మనం నచ్చచెప్పాలి. ఈ విషయంలో మన ప్రభుత్వం ఇదివరకే చర్య తీసుకున్నది. రష్యా నిర్ణయంవల్ల ఏర్పడగలపరిణామాలను రాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్, ప్రధాని ఇందిరా గాంధి ఇదివరకే బాహాటంగాను, సోవియెట్ నాయకులతో ఆంతరంగిక చర్చలలోను, లేఖల ద్వారాను వివరించడం జరిగింది.

కాగా, ప్రధాని విజ్ఞప్తి చేసినట్టు ఈ సమస్యను సమైక్యంగాను, హుందాతనంతోను మనం ఎదుర్కోవాలి. లోగడ మనకు ఎంతో సహాయం చేసిన దేశంతో ఈ సమస్యపై విరోధం తెచ్చుకొనడం వివేకం కానేరదు; రాజనీతిజ్ఞత అంతకంటె కాబోదు.

రాజ్యకూటాలు

ప్రాచ్య, పాశ్చాత్య రాజ్యకూటాల మధ్య ఉద్రిక్తతలు సడలి, అవిసన్నిహితమౌతున్న సూచనలు కానవస్తున్న సమయంలో చెకొస్లొవాకియా సమస్య చినికి చినికి గాలివానగా పరిణమించి, రెండు కూటాల మధ్య తిరిగి వైమనస్యాలకు దారితీసేటట్టున్నది.

చెకొస్లొవాకియాలోని తాజా పరిణామాలకు అమెరికా బాధ్యత వున్నదని సోవియెట్ రష్యా ఆరోపించింది. "చెకొస్లొవాకియాలో జోక్యం చేసుకుంటే సహించబోను సుమా!" అని హెచ్చరించింది కూడా.

కాలగతిని మార్చడం ఎవరితరం? ఒక దేశం తనపై మరొకదేశం ఆధిపత్యాన్ని సహించరాదని నిర్ణయించుకున్నప్పుడు దాన్ని నిరోధించడం కాల ప్రవాహానికి ఎదురీతయే కాగలదు. రష్యా ప్రాబల్యంలో వుండకుండా తాను స్వతంత్రంగా వ్యవహరించాలని యుగొస్లావియా నిర్ణయించుకుని, 1948 ప్రాంతాలలోనే "కామిన్ ఫారం" నుంచి తప్పుకున్నది. చాలా చిన్న రాజ్యమైనా, అల్బేనియా సయితం రష్యాకు భిన్నమైన స్వతంత్ర విధానాన్ని అనుసరిస్తున్నది. పోతే, ఇటీవల రుమేనియా కూడా తూర్పు యూరోపియన్ రాజ్యకూటం చెప్పుచేతలలో వ్యవహరించడంలేదు. 1956 లో హంగరీలో సయితం ఇందుకు ప్రయత్నం జరిగినా, అక్కడి తిరుగుబాటును రష్యా బల ప్రయోగంతో అణచివేసింది కాగా, ఇప్పటి చెకొస్లొవాకియా పరిణామాలు కూడా ఒక విధంగా సహజమనవేమో!

చెక్ ప్రజలు సహజంగా స్వేచ్ఛాప్రియులు. ప్రజాస్వామ్య వ్యవస్థకు చెక్ నాయకులు డాక్టర్ మాజరిక్, డాక్టర్ బెనిష్ మొదలైనవారు ఎంతో దోహదం చేశారు. 1948 లో చెకొస్లొవాకియా విదేశాంగ మంత్రి డాక్టర్ మాజరిక్ ఆత్మహత్య చేసుకొనడానికి అక్కడి ప్రజాస్వామిక వ్యవస్థకు భంగం కలుగడమే కారణమని పాశ్చాత్య రాజ్యాలు ఆరోపించాయి. ఆ తరువాత చెకొస్లొవాకియాలో ఏదో విధంగా కమ్యూనిస్టు వ్యవస్థ కుదురుకున్నదనుకోండి. కాని, అనుక్షణ పరివర్తనశీలమైన రాజకీయ రంగంలో ఏది శాశ్వతం? అమెరికాకు ఒకప్పుడు ఉపగ్రహంగా చెల్లిన ఫ్రాన్స్ ఈనాడు దాని మాట వింటున్నదా? ఒకే రాజ్యకూటానికి చెందిన బ్రిటన్, ఫ్రాన్సులు సమష్టి మార్కెట్టు విషయంలో ఎంతగా వివాదపడలేదు?

మొన్న లోకసభలో ప్రధాని ఇందిరా గాంధి అన్నట్టు, రాజ్యకూటాల స్వరూప స్వభావాలు మారిపోతున్నాయి వాటిని పూర్వ రూపంలో మిగల్చడం ఎవ్వరి తరం కాదు. ఈ పరిణామాన్ని సమరసంగాకాక, బలప్రయోగంతో నిరోధించడానికి సోవియెట్ రష్యా ప్రయత్నిస్తే, అంతర్జాతీయ రంగంలో తిరిగి ఉద్రిక్తత ఏర్పడవచ్చు. అందువల్లనే, వియత్నాం యుద్ధంలో అమెరికా జోక్యాన్ని నిరసించిన ప్రసిద్ధ బ్రిటిష్ తత్వవేత్త బెర్‌ట్రాండ్ రస్సెల్ చెకొస్లొవాకియాపై బలప్రయోగానికి దిగవలదని మొన్న రష్యాకు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య ప్రియులు, ప్రపంచ శాంతివాదులు ఈ విజ్ఞప్తిని బలపరచగల రనడంలో సందేహంలేదు.

చెకొస్లొవాకియాలోని సోవియెట్ సైనికులు స్వదేశానికి తరలిపోతున్నట్టు కొన్ని వార్తలు సూచిస్తున్నాయి. తమ వ్యవహారాలలో రష్యా జోక్యం సహించరాదన్న చెక్ కొత్త నాయకత్వం హెచ్చరికకు అనుగుణంగానే రష్యన్ సైనికుల ఉపసంహరణ జరుగుతున్నట్టు ఈ వార్తల ద్వారా తెలుస్తున్నది. ఇదే నిజమైతే, హర్షించదగు పరిణామమే కాగలదు.

పాకిస్తాన్‌కు సహాయం: రష్యా చర్యలోని అంతర్యం

(నిన్నటి సంచిక తరువాయి)

1967 మే 17 న అప్పటి పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ పీర్జాదా మాస్కో పర్యటించిన తర్వాత, రష్యా ఉప విదేశాంగమంత్రి శ్రీ వీర్యూవిన్ పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయి ప్రశ్నే లేదని ఇండియా రాయబారితో చెప్పారు. 1967 ఆగస్టులో కొన్ని సోవియెట్ హెలికాప్టర్లను పాకిస్తాన్‌కు అమ్మకం చేయదలచినట్టు కొన్ని పాశ్చాత్య పత్రికలు వార్తలను ప్రచురించగా భారత రాయబారితో సోవియట్ డిప్యూటీ విదేశాంగమంత్రి శ్రీ వినోగ్రాడోవ్ "అది పూర్తిగా వ్యాపారసంబంధమైన క్రియ అని, అందులో సైనిక, రాజకీయ వుద్దేశాలు ఏమీలేవ"ని చెప్పారు. మొన్న ఏప్రిల్‌లో శ్రీ కోసిగిన్ పాకిస్తాన్ పర్యటనలో సోవియెట్ రష్యా విదేశీ ఆర్థిక సంబంధాల సంఘం ఉపాధ్యక్షుడైన కర్నల్- జనరల్ డిడోరోవిచ్‌ని వెంటపెట్టుకు వెళ్ళారు. ఈయన రష్యా ఆయుధాలను అమ్మడంలో ముఖ్యుడు. ప్రభుత్వానికి విషయం కూడా తెలియకపోలేదు. విదేశ వ్యవహారాలశాఖకు చెందిన ఒక సీనియర్ అధికారి శ్రీ కోసిగిన్ ఢిల్లీకి వచ్చినపుడు ఈ విషయం గురించి అడగ్గా "జనరల్ కాదని చెప్పేందుకు కూడా రావచ్చుకదా?" అని ఆయన సమాధానమిచ్చారు.

శ్రీ కోసిగిన్ ఇండియాకు వచ్చినపుడు "రష్యాకు పాక్‌కు ఆయుధాలను సప్లయి చేయాలన్న తలంపు లేదు. రష్యా ఇండో-పాకిస్తాన్‌ల మధ్యగల ముఖ్యమైన సమస్యల శాంతియుత పరిష్కారానికి పాటుపడుతున్నందున, ఉప ఖండంలో "ఆయుధాల పందాన్ని" ప్రారంభించడం దాని అభిమతం కాదు" అని విస్పష్టంగా ఇండియా ప్రభుత్వానికి తెలిపారు. శ్రీ కోసిగిన్ పాకిస్తాన్ పర్యటన తర్వాత పాకిస్తాన్ సేనాధిపతి జనరల్ యాహ్యాఖాన్‌ను జూన్ 27న రష్యా ఆహ్వానించింది. దీనితో కొంత నిజం తేలింది. సూత్రప్రాయంగా పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరాకు అంగీకరించిన తర్వాతనే రష్యా శ్రీ యాహ్యాఖాన్‌ను ఆహ్వానించిందని కొన్ని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఆయన ఒక సైనిక ప్రతినిధివర్గంతో పోవడం, అక్కడ రష్యా సైనిక విభాగాలను పరిశీలించడం, తమ ఆయుధావసరాలను, ఆయుధ సరఫరావాగ్దానతను గురించి రష్యా నాయకులతో చర్చించడం, అన్నిటిని మించి శ్రీ జాకిర్‌హుస్సేన్ రేపు మాస్కోకు బయలుదేరుతారనగానే ఆ బృందం పాకిస్తాన్‌కు తిరిగివెళ్ళడం పై విషయాన్ని మరికొంత దృఢపరుస్తుంది. అసలు శ్రీ కోసిగిన్ పాకిస్తాన్ పర్యటన సందర్భంలోనే ఆయుధవిక్రయానికి ప్రాతిపదిక పడిందని, తర్వాత పాక్ సైనికాధికారి, మరి 10 మందిగల సైనికబృందంతో రష్యాను పర్యటించిన సందర్భంలో తుది ఒప్పందం కుదిరిందనికూడా కొన్ని విశ్వసనీయవర్గాలు పేర్కొంటున్నవి. ఈ విషయంపై పాకిస్తాన్‌కూడా ఏమీ వ్యాఖ్యానించకుండా మిన్నకున్నది. ఈ విషయం భారతప్రభుత్వానికి తెలియదని, అది ఏమేమో ఊహించుకుంటూ, రష్యామాట లనే నమ్ముకున్నదని కొన్ని ప్రతిపక్షవర్గాలు చెబుతున్నాయి.

శ్రీ అయూబ్‌ఖాన్ తను రష్యా పర్యటించినప్పుడు ఇండియాకు రష్యా ఆయుధసహాయంపై అత్యంతరం తెలుపగా రష్యానాయకులు "రష్యా ఇండియాకిచ్చిన వాగ్దానాలను వుపసంహరించుకోలేదని" చెప్పారు. అట్టిసహాయం ఉపఖండంలో ఆయుధాల అసమానత్వానికి దారి తీస్తుందన్న శ్రీ అయూబ్ వాదనను కూడా త్రోసిపుచ్చారు. కాని, ప్రస్తుతం ఈవిషయాన్ని రష్యా అంగీకరించినట్టు తెలుస్తున్నది. పోతే, ఇండియాకు ఆయుధాలు సప్లయి చేసిన కారణంగా ఏర్పడిన దక్షిణాసియాలోని ఆయుధాల అసమానత్వాన్ని గురించి పాకిస్తాన్ ఆందోళన చెందిన తర్వాతనే తన సర్వసైన్యాధిపతి యాహ్యాఖాన్ బృందం సోవియెట్ రష్యాతో ఆయుధాల విషయమై సంప్రతించేదుకే పంపబడిందని చెప్పబడుతున్నది.

యాహ్యాఖాన్ ప్రయత్నాలు

1966లో శ్రీ యాహ్యాఖాన్ ఆయుధ సహాయానికై రష్యా వెళ్ళినపుడు ప్రయత్నాలు విఫలమైనందున 1968 ఏప్రిల్‌లో శ్రీ కోసిగిన్ పాక్ పర్యటన సమయంలో పాకిస్తాన్ ఆయుధాల విషయమై గట్టిగా బలవంత పెట్టిందని తెలుస్తున్నది. కాని, శ్రీ కోసిగిన్ ఢిల్లీకి వచ్చినపుడు ప్రధానితో "పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాలివ్వకుంటే అది చైనా నుంచి తీసుకుని దానితో మరింత సన్నిహితమౌతుంద"ని చెప్పారు, అయినా ఇండియామైత్రికి భంగం కలిగే విధంగా పాకిస్తాన్ మైత్రి కోరము అని రష్యా నాయకులు పదేపదే చెబుతున్నారు.

ఇలా ఇండియాపట్ల రష్యా ఆయుధ సహాయం చేయకుండా చేసేందుకుపాకిస్తాన్ బహుముఖ ప్రయత్నాలు చేసింది. కాని, అవన్నీ విఫలమైనందునతనకు కూడా ఆయుధ సరఫరా చేయమని రష్యాను వత్తిడి చేస్తున్నట్టు వెల్లడవుతున్నది. ఈ విషయాన్ని సోవియెట్ నాయకులు విరాకరిస్తున్నా, యదార్థం మాత్రం లేకపోలేదు. దీనికి కారణం 1965 లో తను దాడి చేసినప్పుడు ఇండియాకు ఆయుధ సహాయంలేకుండా చేయాలన్న సంకల్పం పాకిస్తాన్‌లో కానరాకపోగా తాను కూడా ఆయుధ సహాయం సాధ్యమైనంత అధికంగా పొందాలన్న భావం పూర్తిగా అలముకొంది.

శ్రీ

పి. జాఫర్ అలీఖాన్

రష్యా విధానంలో మార్పు

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య తాష్కెంట్ ఒప్పందం తర్వాత అమెరికా ఇరుదేశాలకు ఆయుధాలివ్వడం మానివేసింది. అప్పటినుంచి మనకు రష్యా ఆయుధ సరఫరా చేస్తున్నది. కాని, తాష్కెంట్ ఒప్పందం తర్వాత నుంచి ఇండియాపట్ల రష్యా విధానం మారుతున్నది. కాశ్మీర్ విషయంలోకూడా దాని దృక్పథంలో మార్పు వచ్చినదని అంటున్నారు. అసలు మొదట కాశ్మీర్ విషయంలో సమితిలో మన వాదనను సమర్థించింది రష్యాయే. పోతే ఇప్పుడు పాకిస్తాన్‌కు ఆయుధాలివ్వడానికి కూడా సిద్ధమయింది, ఇప్పటివరకు పాకిస్తాన్‌కు ఆయుధాలివ్వమని ఎన్నోసార్లు రష్యా ఇండియాకు హామీ ఇచ్చింది. ఇవన్నీ ఆలోచిస్తే రష్యా దృక్పథంలో మార్పుకు కారణాలు కూడా ద్యోతకమవుతాయి.

గత మూడు సంవత్సరాల నుంచి రష్యా నాయకులు టర్కీ, ఇరాన్, పాకిస్తాన్, జపాన్, ఇండియా మున్నగు దేశాలతో వాటి రాజకీయ విధానాలతో నిమిత్తంలేకుండా సంబంధ బాంధవ్యాలను పెంపొందించుకొనేందుకు తగు చర్యలు తీసుకొంటున్నారు. ఈ దేశాలతో ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలు నెలకొల్పుకోవడంవల్ల, వీటిపైనున్న అమెరికా ఆధిక్యతను అరికట్టవచ్చని, తమ ప్రాబల్యం పెంచుకోవచ్చని వీరు భావిస్తున్నారు. ఈ ఆంతర్యాన్ని ప్రతి ఒకరు పసికట్టగలరు, పాకిస్తాన్ విషయంలో చైనా ప్రభావం నుంచి కూడా దాన్ని దూరం చేయవచ్చని అభిప్రాయ పడుతున్నారు. రష్యా ఆయుధాలు ఇరాన్‌కు సప్లయిచేసే ప్రస్తావనవచ్చినపుడు మాస్కోలోని భారత రాయబారి ఇందువల్ల ఈ ఆయుధాలు పాకిస్తాన్‌కు చేరగలవనే ఆందోళనను తెల్పేందుకు రష్యా విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికో దగ్గరకు వెళ్ళారు. కాని, శ్రీ గ్రోమికో "రష్యా ఈ విషయాన్ని ఇండియా చెప్పనవసరంలేకుండానే అంతకు ముందే మనసులో పుంచుకొంది. దీనికవసరమైన చర్యలన్ని తీసుకొన్నది" అని ఆయనకు సమాధానం చెప్పాడు.

ఎవరిపై ప్రయోగం?

ఇప్పుడు, లోగడ ఇండియాకిచ్చిన హామీలను అక్షరార్థం చేస్తూ, పాకిస్తాన్ వలలో చిక్కుకొని దానికవసరమైన ఆయుధాలనివ్వ సంకల్పించింది. అసలు ఏమి ఇవ్వదలచుకున్నదో బయట పెట్టకుండా "చిన్న రకం", "పరిమితంగా" అనే బుకాయింపు మాటలతో కప్పిపుచ్చుతున్నది. కేవలం ఆత్మ రక్షణాయుధాలు మాత్రమే గాని, ఇతరమైన మారణాయుధాలు ఇవ్వడం లేదని పైకి తెలుపుతున్నది, ఇవన్నీ చూస్తే రష్యా తన చర్యను ఎన్నో విధాలుగా సమర్థించుకొంటున్నదని తెలుస్తున్నది. అసలు పాకిస్తాన్ ఎవరినుంచి ఆత్మరక్షణకు ఆ ఆయుధాలను ప్రయోగిస్తుంది? దానికి ఇండియా తప్ప బద్ధశత్రువేదీ లేదే? పైగా ఇంతకుముందు అది దురాక్రమణ చేసిన పుదంతాలు కూడా రష్యాకు తెలియకపోలేదు. అన్నీ తెలిసే పాకిస్తాన్‌కు ఆయుధాలందివ్వడానికి సన్నద్ధమైనదంటే ఇందులో అర్థం లేకపోలేదు. "ఇండియా ఎవ్వరినైనా దురాక్రమణ చేయదు. తనపై చేసిన దురాక్రమణను ఎదిరించింది, ముందుకూడా ఏ దేశంపైనైనా దురాక్రమణ చేయడం ఇండియా ఎప్పటికీ చేయదు" అని ప్రధాని అనడం వాస్తవిక విషయం.

ఆయుధ సరఫరాకు కారణాలు

రష్యా పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేయడానికి ముఖ్యంగా రెండు కారణాలు చెప్పబడుతున్నవి. మొదటిది పాకిస్తాన్‌ను అమెరికా, చైనాల ప్రభావం నుంచి దూరం చేయడం. ఈ విషయాన్ని శ్రీ కోసిగిన్ ఢిల్లీకి వచ్చినప్పుడు స్వయంగానే చెప్పారు. రెండవది: అణ్వస్త్ర నిరోధక ఒప్పందంపై సంతకం చేసేందుకు ఇండియాను ఒత్తిడి చేయడం. ఈ అభిప్రాయాన్ని ఇటీవల హిందూ మహాసభ నాయకులుకూడా ప్రకటించారు. ఈ ఒప్పందంపై తన అలీనవిధానాన్ని వదలి ఇండియా స్వతంత్రంగా ఆలోచించే అవకాశం తీసుకొన్నందుకు రష్యాచేసే ప్రతిక్రియ ఇది అని కొందరు శంకిస్తున్నారు.

చైనా అంటే అమెరికాకు సరిపడదు, రష్యాకు సరిపోదు. ఈ పరస్పర వైరుధ్యంకల మూడు దేశాలు తమ సహాయాన్ని పాకిస్తాన్‌కందిస్తూ దాన్ని తమవైపు త్రిప్పుకోవాలని చూస్తున్నాయి. ఇంతవరకు చైనా, అమెరికాలు ప్రయత్నిస్తున్నాయి. ఇప్పుడు రష్యా అంతకంటె గొప్పఊహతో తన ఆయుధ సహాయంవల్ల మిగతా రెంటి ప్రభావం నుంచి దూరంచేసి తన ప్రాబల్యాన్ని అసియాలో చాటాలని ప్రయత్నిస్తున్నది. అందుకే ఈ మూడుదేశాలు పాకిస్తాన్‌కు ఆయుధాలివ్వడానికి తమంత తామే ప్రాకులాడుతున్నాయి. ఇదంతా మధ్య పాకిస్తాన్‌కు లాభసాటిగా పరిణమిస్తున్నది. ప్రస్తుతం రష్యా కున్న ఆలోచన ఎలా ఫలం కాగలదో చైనా, అమెరికాల ఎడ పాకిస్తాన్ వైఖరిని గమనిస్తే తెలుస్తుంది. పాక్‌కు తన ఆయుధ సహాయం చేత ఇండియా, చైనాలపై తన ప్రాబల్యాన్ని పెంచుకోవచ్చని రష్యా అనుకుంటున్నది. అమెరికా కూడా ముందు ఇదే విధంగా భావించింది. కాని, పాకిస్తాన్ అమెరికా సూచనలను దిక్కరించి దాని ఆయుధాలను ఇండియాపై ప్రయోగించి చైనాలో చేయి కలిపింది. అప్పుడు దాని దైవం అమెరికాకు వెల్లడైంది. రష్యాకు కూడా ఇలాంటి అనుభవం కలగడంలో ఆశ్చర్యం లేదు. అప్పుడు తన అంచనాలు తప్పినవని దానికి తెలిసివస్తుంది. ఏమైనా స్వార్థ ప్రయోజనాలతో, ప్రాబల్యంకై ప్రాకులాటతో రష్యా తలపెట్టిన పని శ్రీ బాబ్‌పాయ్ అన్నట్టు "అంతర్జాతీయ రాజకీయ క్రీడ"యే కాగలదు

పోతే రష్యా పాకిస్తాన్‌కు మారణాయుధ సహాయం చేయనిదే అది ఇండో-పాక్ సమస్యలపై నిజంగా తటస్థ విధానాన్ని వహిస్తున్నట్టు అనుకోవానికి వీలులేదని పాకిస్తాన్ రష్యాకు తెలియజేసి పుండపచ్చునని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు. అలాగే ఇండియా రష్యా నుంచి అన్ని తరహాల ఆయుధాలను కొనిందని, పాకిస్తాన్‌కు కూడా అమ్మడంలో ఏమీ భేదం లేదని రష్యా వాదించ బూనినట్టు తెలుస్తున్నది. ఇండియా, పాక్‌ల మైత్రీ భావమే తనకు కావలసిందని, అటు వంటప్పుడు ఇండియా అభ్యంతరం చెప్పరాదని వాదిస్తున్నది. ఇట్టి పరిస్థితుల్లో ఇండియా ఏమీ అభ్యంతరం చెప్పేందుకు వీలు లేకుండా వున్నది. అయితే, రష్యా నిజంగా ఇండో-పాక్ సంబంధాలను మెరుగుపర్చడానికి ఇష్టపడి ప్రయత్నిస్తున్నట్లయితే అది ఇరు దేశాల మధ్య నిర్బంధ సంధికి ఒప్పుకునేలా చేసి పుండేదని కొందరు భావిస్తున్నారు. ఇండియా తనంతతాను నిర్బంధ ఒప్పందానికి సంసిద్ధతను చూసి, ఇరు దేశాలమధ్యగల సమస్యలను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవచ్చునని సూచించినా దీన్ని పాకిస్తాన్ తిరస్కరించింది. కాశ్మీర్ సమస్య తన యిష్టప్రకారం పరిష్కారమయ్యే దాకను ఈ సంధిని అంగీకరించనని చెప్పుచున్నది. రష్యా ఇప్పుడు నిర్ణయించుకొన్న ఆయుధ సహాయమేకాక, భవిష్యత్తులో పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయి ఇండో-సోవియెట్ మైత్రి ప్రాతిపదికపై ఆధారపడి వుంటుందని కూడా తెలియజేస్తున్నది. ఈ విషయం రాష్ట్రపతి సోవియెట్ నాయకుల గౌరవార్థం మాస్కోలో చేసిన విందు అనంతరం శ్రీ కోసిగిన్ దారతీయ పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పారు.

(సశేషం)

విశాఖ మునిసిపల్ ఎగిక్యూటివ్ కమిటీ

పోటీలేకుండా ఏడుగురు సభ్యుల ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జులై 23— విశాఖపట్నం మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీకి నేటి ఉదయం జరిగిన ఎన్నికలలో దిగువ పేర్కొన్నవారు పోటీ లేకుండా ఎన్నికైనారు:

శ్రీయుతులు ఎస్. పైడిపల్లి నాయుడు, బి. నాగరాజు, జె. ఎల్లాజీరావు, వీరు మునిసిపల్ డెమొక్రాటిక్ పార్టీకి చెందినవారు.

శ్రీయుతులు ఎస్. అచ్చిరాజు చైర్మన్ వర్గానికి చెందినవారు, టి. జగన్నాథరావు, విశాఖ సేవాసమితి, ఎన్. ఎస్. ఎన్ రెడ్డి, జనసంఘం, వి. వి. రంగనాయకులుగుప్తా, సిటిజన్ ఫ్రంట్.

నిర్మల్, వరంగల్లులలో రైస్‌మిల్లులపై అధికారుల దాడి

415 క్వింటాల్స్ బియ్యం స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 23— రాష్ట్ర విజిలెన్స్ విభాగం అధికారులు నిర్మల్‌లో రెండు బియ్యం మిల్లులు, వరంగల్లులో ఒక బియ్యం మిల్లుపై దాడిచేసి, లైసెన్సు లేకుండా అమ్ముతున్న 40 వేల రుపాయల విలువగల 415 క్వింటాల్స్ బియ్యం, 120 క్వింటాల్స్ ధాన్యాన్ని స్వాధీనం చేసుకొన్నట్టు ఇక్కడకు అధికారికంగా తెలియవచ్చింది.

టార్పిలైట్ సెల్స్‌ను అక్రమ లాభార్జనకు అమ్ముతున్న నలుగురు వ్యక్తులను అనంతపురంలో అరెస్టుచేశారు. వారి వద్ద నుంచి 100 సెల్స్‌ను వారుస్వాధీనం చేసుకొన్నారు.

మద్రాసు ప్రతినిధివర్గం వోల్గాగ్రాడ్ పయనం

మద్రాసు, జులై 23— మద్రాసు స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి శ్రీ ఎం. ముత్తుస్వామి నాయకత్వాన అయిదు సభ్యులతో కూడిన ప్రతినిధివర్గం వోల్గాగ్రాడ్ మునిసిపాలిటీ ఆహ్వానంపై మొన్న ఇక్కడి నుంచి బయలుదేరి సోవియెట్ యూనియన్ వెళ్ళింది.

ఇటీవల వోల్గాగ్రాడ్ పురపాలక సంఘం తరపున ఒక ప్రతినిధి వర్గం మద్రాసును సందర్శించింది. మద్రాసు, వోల్గాగ్రాడ్‌లను సోదరి తుల్యమైననగరాలుగా పరిగణించడానికి ఆ బృందం అంగీకరించింది.

మద్రాసు ప్రతినిధివర్గం రష్యాలోని వివిధ నగరాలు సందర్శించి, పురపాలక విధానాల గురించి పరిశీలిస్తుంది. అది తూర్పు జర్మనీని కూడా సందర్శించిన తర్వాత ఆగస్టు 22 వ తేదీన తిరిగి ఇక్కడికి వస్తుంది.

బోర్నలోని వ్యక్తి

పదచ్యుతుడైన ఇరాక్ ప్రెసిడెంట్

అబ్దెల్ రహమాన్ ఆరిఫ్

ఇరాక్ ప్రెసిడెంట్ పదవి నుంచి జనరల్ అబ్దెల్ రహమాన్ ఆరిఫ్‌కు ఉద్వాసన జరగడంలో ఆశ్చర్యంలేదు. ఎందువల్లనంటే, ఆయన 1966 ఏప్రిల్‌లో అధికారంలోకి వచ్చినప్పుడే ఆయన అధ్యక్షపదవిలో ఎంతకాలం వుండగలరని రాజకీయ పరిశీలకులు అనుమానాన్ని వ్యక్తం చేయలేకపోలేదు.

కారణం— రహమాన్ ఆరిఫ్ అధ్యక్షుడు కావడమే ప్రత్యేక పరిస్థితులలో జరిగింది, అప్పట్లో అధ్యక్షుడుగా వున్న తనఅన్న సలాం ఆరిఫ్ అకస్మికంగా విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో రహమాన్ ఆరిఫ్ అధ్యక్షుడైనారు. అన్న స్థానంలో తమ్ముని ప్రతిష్ఠించకపోతే సైన్యంలో తగవులు తన్నవన్న వుద్దేశంతోనే ఇరాక్ సైనికాధికారులు అలా చేశారు.

రహమాన్ ఆరిఫ్ రాజకీయాలకు ఎప్పుడూ దూరమే. ఆయన అక్షరాల సైనికుడు. అన్న అధ్యక్షుడుగా వున్నప్పుడు ఆయన పదవికి మిగిలిన సైనికాధికారులు ఎసరుపెట్టకుండా చూడ్డమే ఆయన పని. ఆయన భార్య ప్రేమ అలాంటిది.

అన్నను పదచ్యుతునిచేయడానికి ఎప్పుడు ప్రయత్నంజరిగినా, తమ్ముడు తనసైన్యాలతో అతనికి బాసటగా రంగంలోకి వచ్చేవాడు. రహమాన్ తోడ్పాటు లేకపోతే సలాం అంతకాలం ప్రెసిడెంట్‌గా వుండగలిగేవాడు కాదు.

ఒకసారి ప్రెసిడెంట్ సలాం ఆరిఫ్ విమానం బాగ్దాద్ నుంచి కయిరో బయలుదేరగానే దాన్ని కూల్చివేయడానికి కుట్ర జరిగితే, దాన్ని ముందుగానే రహమాన్ పసిగట్టి ప్రమాదాన్ని తప్పించాడు, మరొకసారి కాపలాదారులతో అరబ్‌రాజ్యాదినేతలసమావేశంలో సలాం ఆరిఫ్ పాల్గొంటున్నప్పుడు స్వదేశంలో ఆయన హయాంను క్రూరద్రోయడానికి ప్రధాని రజాక్ సైనిక విప్లవాన్ని తలపెట్టగా, దాన్ని రహమాన్ ఆరిఫ్ మొగ్గలోనే త్రుంచివేశాడు.

ఇరాక్‌కు మనకు మిత్రో, నాగ విద్రోహుల సమస్యలవలెనే కుర్డ్ తిరుగుబాటుదార్ల సమస్య వుంది. బాగ్దాద్ ప్రభుత్వ ఆధ్వర్యాన్ని సహించని వీరు చీటికిమాటికి తిరుగుబాటుచేసి స్వాతంత్ర్యం ప

కేంద్రంపై అభిశంసన తీర్మానం త్రోసివేత

రష్యా చర్చపట్ల లోకసభలో అన్నిపక్షాల నాయకుల ఆందోళన

న్యూఢిల్లీ, జులై 22—

పాకిస్తాన్‌కు సోవియెట్ ఆయుధ సహాయం దృష్ట్యా ప్రభుత్వ విదేశాంగ విధానం "విఫలమైనద"న్న కారణంపై ప్రభుత్వంపై ప్రతిపాదింపబడిన ఒక అభిశంసన తీర్మానాన్ని నేడు లోకసభ త్రోసిపుచ్చింది

తీర్మానానికి అనుకూలంగా 61 ఓట్లు రాగా, ప్రతికూలంగా 206 ఓట్లు వచ్చాయి. ఈ తీర్మానాన్ని సభవారు అత్యధిక మెజారిటీతో త్రోసిపుచ్చినప్పటికీ, మంత్రివర్గమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగేతోసహా సభకూలి అన్ని ప్రతిపక్షాలవారు సోవియెట్ నిర్ణయంపై తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు.

తొలుత ఈ విషయమై ఒక ప్రకటన చేసిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సభలో ప్రసంగిస్తూ, సోవియెట్ నిర్ణయం తెలిసిన వెంటనే, ఇండియాకు దానివల్ల ఉత్పన్నం కాబోయే చిక్కులను గురించి ప్రధాని కోసిగిన్‌కు తెలియజేసినట్టు చెప్పారు.

పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయివల్ల ఉపఖండంలో ఉద్రిక్తత పెరిగగలదని, అంతేకాకుండా ఇండియా రక్షణ బాధ్యత హెచ్చగలదని ప్రధాని కోసిగిన్‌కు ఇండియా వివరించిందని ప్రధాని తెలియజేశారు.

ఈ అభిశంసన తీర్మానాన్ని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ పిలూమోడీ ప్రతిపాదించారు. తీర్మానం ప్రతిపాదనకు అవసరమైన సమర్థన లభించినందున నేటి మధ్యాహ్నం దానిని చర్చకు చేపట్టడం జరిగింది.

ఈ వాయిదా తీర్మానంపై చర్చకు రెండున్నర గంటల కాలం పట్టింది. సామాన్యంగా అట్టి వాయిదా తీర్మానాలకు చాలా తక్కువ కాలం మాత్రమే కేటాయించబడుతుంది.

ఆశించిన విధంగానే సోవియెట్ నిర్ణయం లోకసభలోను, రాజ్యసభలోను కూడా ప్రస్తావనకు వచ్చింది.

సోవియెట్ ఆయుధ సహాయం విషయాన్ని రేపు రాజ్యసభ చర్చిస్తుంది.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ డి.ఎన్. పటోడియా ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై ప్రధాని ఒక ప్రకటనను చేయాలని ఆందోళనచెందిన పలువురు సభ్యులు గంటకుపైగా శ్రీమతి గాంధిపై ప్రశ్నల వర్షం కురిపించారు. దాని తరువాత వాయిదా తీర్మానం ప్రతిపాదింపడం జరిగింది.

చాలా తక్కువవేపు జరిగిన ఈ చర్చలో దాదాపు ముఖ్యమైన ప్రతిపక్ష సభ్యులందరూ పాల్గొన్నారు.

తీర్మానం ప్రతిపాదించిన శ్రీ పిలూమోడీతోపాటు శ్రీయుతులు ఎ. బి. బాజ్‌పాయ్ (జనసంఘం) ఎస్.ఎ. డాంగే (మితవాద కమ్యూనిస్టు) పి. రామమూర్తి (మార్క్సిస్టు), ఆచార్య కృపలానీ (ఇండిపెండెంట్). మధులిమాయే (ఎస్.ఎస్. పి.) ఎస్. ఎన్. ద్వివేది (పి. ఎస్. పి.) ప్రభృతులు కూడా చర్చలో పాల్గొన్నారు. కాంగ్రెసు సభ్యులు శ్రీ కె. హనుమంతయ్య, శ్రీమతి తారకేశ్వరీ సిన్హాలు కూడా పాల్గొన్నారు.

ప్రస్తుత పరిస్థితికి ప్రభుత్వానిదే బాధ్యత అని శ్రీ డాంగే తప్ప పలువురు ప్రతిపక్ష నాయకులు విమర్శించారు.

ప్రభుత్వ విదేశాంగవిధానం "లోపభూయిష్టంగా" వున్నట్టు అభిప్రాయాన్ని పలువురు సభ్యులు వ్యక్తంచేశారు.

"వాస్తవంగా స్వతంత్రమైన విధానాన్ని" ప్రభుత్వం అనుసరించాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు. అయితే అట్టి స్వతంత్ర విధానాన్ని ఎస్తుత ప్రభుత్వం అనుసరింపగల స్థితిలో లేదని శ్రీ ద్వివేదీ విమర్శించారు.

స్వశక్తిపై ఆధారపడిన విదేశాంగ విధానం అనుసరించాలని నొక్కివక్కాణించిన వారిలో శ్రీ డాంగే కూడా వున్నారు.

ప్రధాని ప్రకటన

ఇండియా ఎట్ల విద్రోహకరంగా ప్రవర్తించడానికి కొందరు పాకిస్తానీ నాయకులకు ప్రోత్సాహం ఇవ్వడానికి దోహదం చేయగలదన్న కారణంగానే పాకిస్తాన్‌కు సోవియెట్ ఆయుధ సహాయం పట్ల ఆందోళన చెందుతున్నట్టు ప్రధాని శ్రీమతి గాంధి నేడు లోకసభలో వివరించారు.

ఇండియా ప్రయోజనాలను దెబ్బతీయగలంతటి స్థాయికి పాకిస్తాన్‌ను ఎటిష్టం చేయడానికి ఈ ఆయుధాల సప్లయి చాలదన్న అభిప్రాయాన్ని ప్రధాని వ్యక్తం చేశారు.

పాకిస్తాన్‌కు పెద్దఎత్తున ఆయుధ సహాయాన్ని చేసిన ఇతర దేశాలపై పార్లమెంటు ఇంతవరకు అట్టి తీర్మానం చేయలేదని, అందువల్ల "విచారణ" వ్యక్తం చేస్తూ పార్లమెంటు తీర్మానం చేయాలని తాను అభిలషించడం లేదని ప్రధాని అన్నారు.

కొందరు పాకిస్తాన్ నాయకులు ఇటీవల చేస్తున్న విద్రోహ ప్రసంగాల ప్రాతిపదికపైనే సోవియెట్ ఆయుధ సహాయం లభ్యం చేయబడుతున్నదన్న విషయమై తాము ఆందోళన చెందుతున్నట్టు ప్రధాని వివరించారు.

అయితే, "ఈ ఆయుధ సహాయం ఇండియాపట పాకిస్తాన్‌కు విషమ పరిస్థితి ఏర్పడడానికి ఉద్దేశింపబడలేదని" ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఢాకాలో ప్రసంగిస్తూ స్పష్టంచేయడం జరిగిందని ప్రధాని అన్నారు.

ప్రెసిడెంట్ అయూబ్ హామీపట్ల తాము హర్షిస్తున్నామని ఆమెఅన్నారు. ప్రెసిడెంట్ అయూబ్ తన పార్టీ ధోరణిని పునఃపరిశీలించి, ఇండియాపట్ల స్నేహభావంతో వ్యవహరించగలరని తాము విశ్వసిస్తున్నామని ప్రధాని అన్నారు.

పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయికి అప్పటికే నిర్ణయం గైకొన్న సోవియెట్ యూనియన్ అట్టి ప్రకటన చేయడం 'తమాషా'గా వున్నదని శ్రీమతి కృపలానీ విమర్శించారు.

"అట్టి సంయుక్త ప్రకటనపై సంతకం చేయవలసిందిగా రాష్ట్రపతికి ఎవరు సలహా విచ్చారో ఆశ్చర్యంగా వుంది" అని ఆమె పేర్కొన్నారు.

డి. ఎం. కె. సభ్యుడు శ్రీ కె. పనోహరన్ మాట్లాడుతూ, ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని పునఃపరిశీలించాలని కోరారు. అయితే దీనివల్ల ఇండో.సోవియెట్ స్నేహ సంబంధాలు దెబ్బతినరాదని ఆయన హెచ్చరించారు.

సోవియెట్ యూనియన్ గత రెండు దశాబ్దాలుగా ఇండియాకు మిత్రదేశంగా వుంటున్నదని, ఆకస్మికంగా సోవియెట్ యూనియన్ తన విదేశాంగ విధానాన్ని మార్చుకొనడానికి కారణం ఇండియా విదేశాంగవిధానం విఫలం కావడమేనని ఆయన ఆరోపించారు.

సోవియెట్ నిర్ణయం ఢిల్లీకి గుణపాఠం వంటిదని, ఇప్పటికైనా ఆర్థిక, రక్షణ విషయాలలో స్వయంసమృద్ధి సాధనకు తీవ్ర ప్రయత్నాలు జరగడం అవసరమని ఆయన అన్నారు.

శ్రీమతి తారకేశ్వరి సిన్హా (కాంగ్రెసు-బీహార్) మాట్లాడుతూ, పాకిస్తాన్‌కు సోవియెట్ ఆయుధ సహాయంవల్ల ఉత్పన్నమైన పరిస్థితి పట్ల వ్యవహరించడంలో "మొరటు వైఖరి" వహించిరాదని అన్నారు.

శ్రీ డాంగే ఆందోళన

సోవియెట్ నిర్ణయం పట్ల కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే తీవ్రంగా ఆందోళన వెలిబుచ్చారు.

"దేశంలో సోవియెట్ వ్యతిరేక ధోరణులను" ప్రోత్సహించడానికి జరుగుతున్న ప్రయత్నాల వల్ల ఆయన విమర్శించారు.

ధ్వంసంసమృద్ధి సాధనకు ఇండియా సస్యమైనవన్ని తీవ్ర చర్యలు గైకొనాలని అయితే దానివల్ల ఇండో.సోవియెట్ మైత్రికి విఘాతం వాటిల్లరాదని ఆయన అన్నారు.

వీతావహం చెందవలసిన అవసరం లేదని కూడా శ్రీ డాంగే నొక్కివక్కాణించారు.

ఇండియా పట్ల సోవియెట్ విధానంలో మార్పు వచ్చినదని అనడం పొరపాటని ఆయన అన్నారు. పాకిస్తాన్ పట్ల హర్షధ్వనులు సోవియెట్ యూనియన్ తన విధానాన్ని మార్చుకొన్నదని, అదే విధంగా పాకిస్తాన్ కూడా సోవియెట్ యూనియన్‌పట్ల తన విధానాన్ని మార్చుచేసుకొన్నదని ఆయన అన్నారు.

సోవియెట్ నిర్ణయంపట్ల ఇతర పార్టీలు ఆందోళనలో తమ పార్టీ కూడా పాలుపంచుకొంటున్నదని శ్రీ డాంగే చెప్పారు. అయితే సమస్యకు పరిష్కారం కనుక్కోవలసిన విషయంలో తమ వైఖరి విభిన్నంగా వున్నదని ఆయన అన్నారు.

శ్రీ మురార్జీ వివరణ

ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ చర్చలో జోక్యం చేసుకొంటూ, ఏ దేశం వత్తిడికి ప్రభుత్వం లొంగిపోయే సమస్యే లేదని, ఇండో.పాక్ సంబంధాల విషయంలోగాని, లేదా అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకాలు చేయడం విషయంలోగాని ఏ దేశం వత్తిడికి ఇండియా లొంగబోదని స్పష్టం చేశారు.

"ప్రభుత్వం అధికారంలో వున్నంత వరకు వత్తిడికి లొంగజాలదు" అని ఆయన ప్రకటించారు.

సోవియెట్ యూనియన్ ఇండియాపై వత్తిడి తెచ్చినట్టు చెప్పడం సముచితం కాదని ఆయన అన్నారు.

గంగానదీ జలాల పంపిణీ విషయంలో పాకిస్తాన్‌తో గల వివాదం పరిష్కారానికి మధ్యవర్తిని కోరాలని ఇండియాకు రష్యా సూచించినట్టు వచ్చిన వార్తలను ఉపప్రధాని ఖండించారు.

పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం వల్ల "విస్వదేహంగా" సోవియెట్ విధానంలో మార్పు వచ్చినదని శ్రీ దేశాయ్ చెప్పారు.

పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాలను ఏర్పరచుకొనడానికి రష్యా ప్రయత్నిస్తున్నదని, ఇతర దేశాలతో స్నేహంగా వుండవలదని ఇండియా ఏ విధంగా అంటలు విధించగలదని శ్రీ మురార్జీ ప్రశ్నించారు.

అయితే, ఇండియా ప్రయోజనాలకుభంగకరంగా లేనంతవరకు సోవియెట్ విధానంలోపరిస్థితి అంత తీవ్రరూపం ధరించలేదని మార్పువల్ల ఎట్టి హాని లేదని ఆయనఆమె వివరించారు.

ఇండియా విదేశాంగ విధానం విఫలమైదాడి జరుగగల స్థితి ఇప్పుడు లేదన్న ఆరోపణను ప్రస్తావించి, విదేశాంఇండియా అట్టి దాడిని మరింత శక్తివంతం విధానం ఏ విధంగా విఫలమైనదో వివరించగల విధానం ఏ విధంగా విఫలమైనదో వివరించవలసిందిగా ఉపప్రధాని కోరారు. ఎదుర్కొనగల స్థితిలో వున్నదని ప్రధాని అన్నారు.

సోవియెట్ నిర్ణయంపై విచారం వ్యక్తం చేస్తూ పార్లమెంట ఒక తీర్మానం చేయవలసిన వాదనను శ్రీ దేశాయ్ త్రోసిపుచ్చారు.

ఆచార్య కృపలానీ (ఇండిపెండెంట్) మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితికి బాధ్యత ఇండియా ప్రభుత్వానిదేనని విమర్శించారు. ఇండియాతో సోవియెట్ యూనియన్ "సత్ మిత్రత్వం" విషయమై దేశాన్ని ప్రస్తుతం పెడదారి పట్టిస్తున్నట్టు కూడా ఆయనతో పేర్కొంటారు.

ప్రధాని ప్రకటనపై లోకసభలో ప్రశ్నల పరంపర

న్యూఢిల్లీ, జులై 22— "పాకిస్తాన్ ఆత్మరక్షణకు కూడా అవకాశం ఇవ్వరాదని ఇండియా ప్రయత్నిస్తున్నదని" ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఆరోపించారు.

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధ సహాయంపై విస్తృత ప్రకటన సందర్భంలో సభ్యులు ప్రశ్నలు వేశారు.

జనసంఘం సభ్యుడు ప్రసన్న ఎం.ఎల్. సోంతీకి, కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు డాక్టర్ జోగేంద్రశర్మకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.

చెకోస్లొవాకియా వ్యవహారాలలో రష్యా జోక్యం కలుగచేసుకొనడం గురించి ఇండియా హెచ్చరించాలని ప్రొఫెసర్ సోంతీ కోరారు.

సింధు నదీజలాల వివాదం పరిష్కారమైన ప్రాతిపదికపై గంగా నదీజలాల వివాదం పరిష్కారం చేసుకొనాలని రష్యా కోరుకున్నదా అని శ్రీమతి తారకేశ్వరిసిన్హా అడిగారు.

ఇండో-పాక్ సమస్యలపై రష్యా గైకొన్న ఈ వైఖరి ఇండియాకు అనుకూలంగా లేదా అని కూడా ఆమె అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జవాబు చెబుతూ, ఇండియా, రష్యాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయని, అయితే గంగా నదీజలాల వివాదం పరిష్కారానికి కోసిగిన్ ప్రత్యేకమైన పథకాన్ని సూచించలేదని అన్నారు.

గంగా నదీజలాల పంపిణీపై ఇండియా, పాకిస్తాన్‌లు ఉభయులకు ఆమోదయోగ్యమైన రీతిలో పరిష్కారంకొనగలవనే ఆశాభావాన్ని కోసిగిన్ వ్యక్తపరచినట్టు శ్రీమతి ఇందిరా గాంధి వెల్లడించారు.

తాష్కెంట్ ప్రకటనఅమలువిషయంలో పాకిస్తాన్‌తో సరిసమానంగా ఇండియాను పరిగణించలేదని ప్రధాని అన్నారు, తాష్కెంట్ ప్రకటన అమలుకు ఇండియా ఏకగ్రీవంగా పెక్కుచర్యలు గైకొన్నదని ప్రధాని వివరించారు.

రష్యా వైఖరిలో మార్పు

రష్యా విధానంలో మార్పును గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రస్తావించి, ఇతర దేశాలతోకూడా స్నేహంగా వుండాలని రష్యా వాంఛిస్తున్నదని అన్నారు.

ఈదృష్ట్యా ఇండియావట్లరష్యా వైఖరిలో మార్పు వున్నదని ఆమె అన్నారు. ఈ సమస్యను ఇండియా విశాల దృక్పథంతో పరిశీలవలసి వుంటుందని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

రష్యా ఆయుధ సహాయం భారత ఉపఖండంలో ప్రమాద పరిస్థితిని కల్పించడం లేదా అని శ్రీనమరేంద్రకుండు (పి.ఎస్.పి.) ప్రశ్నించారు.

శ్రీ నాథ్‌పాయ్ తీర్మానాన్ని ప్రధాని ఎందుచేత ఆమోదించలేదని కూడా ఆయన ప్రశ్నించారు.

ప్రధాని జవాబుచెబుతూ నాథ్‌పాయ్ తీర్మానాన్ని తాను ఆమోదించలేదని, 1954 (పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయం చేసిన సందర్భంలో) పార్లమెంటు అట్టి తీర్మానాన్ని ఆమోదించలేదని అన్నారు. ఈ రూపంలో మన అభిప్రాయాన్ని వ్యక్తపరచవలసిన అవసరం తప్పకుండా ఉన్నదని అన్నారు.

పాకిస్తాన్‌కు ఆయుధాలను సోవియెట్ యూనియన్ ఒక్కటి కూడా విక్రయించడం లేదని ప్రధాని అన్నారు.

శ్రీ కుందు: ఇతర దేశాలు మనకు నష్టం కలిగించే విధంగా పాకిస్తాన్‌కు ఆయుధాలు సప్లయి చేయడంలేదా?

ప్రధాని: అది ఎల్లా సాధ్యం. మనకు నష్టం కలిగించే విధంగానే సప్లయి జరుగుతున్నది.

రాష్ట్రపతి రష్యా సందర్శన కార్యక్రమాన్ని రద్దుచేయడం సముచితమైన చర్యకాదని ఆమె అన్నారు.

ఇటలీ ఆందోళనను రాష్ట్రపతి సోవియెట్ నాయకులకు తెలియజేశారని ఆమె అన్నారు.

పాకిస్తాన్‌కు ఏ మేరకు రష్యా ఆయుధాలను సప్లయి చేస్తున్నదని శ్రీ కుందు ప్రశ్నించారు. ప్రధాని జవాబు చెబుతూ ఇట్టి విషయాలకు ఏ దేశం విశేష ప్రచారం ఇవ్వనని అన్నారు.

ఇట్టి సమాచారం ఇండియాకు తెలిసినప్పటికీనాని వెల్లడించదని ఆమె అన్నారు. ఇలాగ మరొక దుర్వ్యాఖ్యాన దాడికిగురికావచ్చునా? అని శ్రీ హరదయాళ్‌దేవ్‌గన్ (జనసంఘం) అన్నారు. రాష్ట్రపతి రష్యా సందర్శన కార్యక్రమాన్ని ఎందుచేత రద్దు చేయలేదని, పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం గురించి సంయుక్త ప్రకటనలో దుచేత పేర్కొనలేదని ఆయన ప్రశ్నించారు.

ఇండియా తన ఆందోళనను వ్యక్తపరచలేనప్పుడు కూడా ప్రధాని అన్నారు. అయితే పరస్పర అంగీకారయోగ్యమైన పరిష్కారాన్వేషణలో ఉభయదేశాలు సహృద్భావాన్ని ప్రదర్శించాలని మాత్రమే శ్రీ కోసిగిన్ కోరారని తెలిపారు.

శ్రీ అచ్యుతమేనన్ ప్రశ్నకు డాక్టర్ రావు సమాధానమిస్తూ, తూర్పు నదుల విషయంలో మధ్యవర్తిత్వం వహించడానికి సంసిద్ధత ప్రకటిస్తూ ప్రసంగం ద్వారా కొన్ని సూచనలు చేయబడ్డాయని చెబుతూ, ఏమైనా ఇందులో ప్రసంగం ద్వారా జోక్యం చేసికొనే ప్రశ్న లేదని, పరక్కా బరాజ్‌ను మన అంచనాల ప్రకారం పూర్తిచేయడం సాధ్యపడగలదని విశ్వసిస్తున్నట్టు ఆయన తెలిపారు.

పాకిస్తాన్‌తో చర్చలు జరపడానికి సంసిద్ధమైతే అవి ద్వైపాక్షికమైనవిమాత్రమే కాగలవని స్పష్టంచేస్తూ, తృతీయ పక్షం ఈ విషయంలో తల దూర్చడానికి సమ్మతించబోమని డాక్టర్ రావు ఉద్ఘాటించారు.

సింధు నదీజలాలకు, తూర్పు నదులకు మధ్య సామ్యం ఏమీ లేదని శ్రీ రామిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెబుతూ, 1957 లో పాకిస్తాన్ ఈ విషయంలో మధ్యవర్తిత్వాన్ని కోరినప్పుడు కీర్తిశేషులైన శ్రీ నెహ్రూ దాన్ని పూర్తిగా తిరస్కరించినట్టు డాక్టరు రావు తెలియజేశారు.

భారత విదేశాంగ విధానం మౌలిక సూత్రాలు

న్యూఢిల్లీ, జులై 22— ఇండియా విదేశాంగ విధానం ఈకింది నాలుగు సూత్రాలపై ఆధారపడివున్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోకసభలో వివరించారు.

1. స్నేహ సంబంధాలు ఎక్కడ పుంటే, అక్కడ వాటిని విస్తృతం చేసుకోవాలి, 2. ఎక్కడ విభేదాలుంటే వాటిని అణచివేయాలి. 3. ఎక్కడైనా అపోహలేర్పడితే వాటిని తొలగించాలి. 4. జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా మనం ఎప్పటికీ రాజీకి సంసిద్ధం కారాదు.

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధ సహాయం నిర్ణయాలపై జరుగుతున్న చర్చలో అలీన విధానంపై వచ్చిన విమర్శలకు సమాధానమిస్తూ ప్రధాని పై విధంగా వివరించారు.

అట్టి మన విదేశాంగ విధానాన్ని ఎవరైనా ఎందుకు వ్యతిరేకిస్తారో తమకు అవగతంకావడం లేదని ఆమె అన్నారు.

ఖాన్ పై విధంగా వ్యాఖ్యానించినట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ఇండియాకు పాకిస్తాన్ మంచి ఎన్నడూ ప్రమాదం రాదని, అట్టి ప్రమాదం తీసుకురావాలని పాకిస్తాన్ వాంఛించడంలేదని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అన్నారు.

"భారతీయ నాయకులు చేస్తున్న గందరగోళమంతా రష్యన్‌లను భయభ్రాంతులను చేయడానికే" అని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ఎట్టి రక్షణలేకుండాచేయాలనే భారతీయ నాయకుల అభిమతం "ఈ గగ్గోలు" ద్వారా వెల్లడవుతున్నదని ఆయన అన్నారు.

ఇండియా సాయుధ బలాలలో పాకిస్తాన్ బలాలు నాలుగింట ఒకటవ వంతు మాత్రమేనని, ఇండియా మిలిటరీ బడ్జెట్టులో పాకిస్తాన్ బడ్జెట్ అయిదింట ఒకటవ వంతు అని ఆయన అన్నారు.

ప్రస్తుతం రక్షణ విషయంలోగల వ్యత్యాసాన్ని తొలగించడానికి రష్యా ఆయుధాలను పాకిస్తాన్ పొందవచ్చునని ఆయన అన్నారు.

తూర్పునదుల విషయమై ఇండో-పాక్ విభేదాలు

తృతీయపక్షం జోక్యానికి సమ్మతించబోమని రాజ్యసభలో ఇరిగేషన్ మంత్రి ప్రకటన

ఫరక్కా ప్రాజెక్టు 1970 జూన్ నాటికి పూర్తికాగలదని వివరణ

న్యూఢిల్లీ, జులై 23—

తూర్పు నదులపై ప్రాజెక్టుల గురించి జరగగల ఇండో-పాకిస్తాన్ చర్చలలో మూడవ పక్షం జోక్యం చేసికొనడానికి సమ్మతించబోమని నేడు రాజ్యసభలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిర్ద్వంద్వంగా ప్రకటించారు.

శ్రీ చిట్టాలను అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, ఫరక్కా ప్రాజెక్టు అనుకొన్న దానికంటె ఒక ఏడాది ముందుగా 1970 జూన్ నాటికే పూర్తి కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

తూర్పు నదులపై ఇండో-పాకిస్తాన్ వివాదాల గురించి సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్ నుంచి వచ్చిన లేఖ విషయమై అడిగిన పెక్కు ప్రశ్నలకు డాక్టర్ రావు బదులు చెబుతూ, ఈ విషయంలో మధ్యవర్తిత్వాన్నికాని, మూడవ పక్షం జోక్యాన్నికాని శ్రీ కోసిగిన్ సూచించలేదని, సింధు నదీజలాల విషయంలోవలె తూర్పునదులపై పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారాన్వేషణలో ఉభయదేశాలు సహృద్భావాన్ని ప్రదర్శించాలని మాత్రమే శ్రీ కోసిగిన్ కోరారని తెలిపారు.

శ్రీ అచ్యుతమేనన్ ప్రశ్నకు డాక్టర్ రావు సమాధానమిస్తూ, తూర్పు నదుల విషయంలో మధ్యవర్తిత్వం వహించడానికి సంసిద్ధత ప్రకటిస్తూ ప్రసంగం ద్వారా కొన్ని సూచనలు చేయబడ్డాయని చెబుతూ, ఏమైనా ఇందులో ప్రసంగం ద్వారా జోక్యం చేసికొనే ప్రశ్న లేదని, పరక్కా బరాజ్‌ను మన అంచనాల ప్రకారం పూర్తిచేయడం సాధ్యపడగలదని విశ్వసిస్తున్నట్టు ఆయన తెలిపారు.

పాకిస్తాన్‌తో చర్చలు జరపడానికి సంసిద్ధమైతే అవి ద్వైపాక్షికమైనవిమాత్రమే కాగలవని స్పష్టంచేస్తూ, తృతీయ పక్షం ఈ విషయంలో తల దూర్చడానికి సమ్మతించబోమని డాక్టర్ రావు ఉద్ఘాటించారు.

సింధు నదీజలాలకు, తూర్పు నదులకు మధ్య సామ్యం ఏమీ లేదని శ్రీ రామిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెబుతూ, 1957 లో పాకిస్తాన్ ఈ విషయంలో మధ్యవర్తిత్వాన్ని కోరినప్పుడు కీర్తిశేషులైన శ్రీ నెహ్రూ దాన్ని పూర్తిగా తిరస్కరించినట్టు డాక్టరు రావు తెలియజేశారు.

బెంగాల్ కాంగ్రెసులో ప్రబలిన వర్గతత్వం

నిర్మూలనకు కృషి చేయాలని అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు శ్రీ నహార్ గ్రూప్ విజ్ఞప్తి

కలకత్తా, జులై 23—

పశ్చిమ బెంగాల్ తిరుగుబాటు కాంగ్రెసుగ్రూపు ప్రతినిధి వర్గం రాష్ట్ర కాంగ్రెసులోని ముఠాపాలన పట్ల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు తమ తీవ్ర నిరసన తెలియజేసినట్టు తిరుగుబాటు వర్గం నాయకుడు శ్రీ విజయసింగ్ నహార్ తెలియజేశారు.

ప్రస్తుతం రాష్ట్రకాంగ్రెసులో విపరీతంగా ప్రబలిపోయిన ఈ ముఠాతత్వాన్ని రూపుమాపగలదానికి కాంగ్రెసు అధ్యక్షుడు సాధ్యమైనంత మేరకు కృషిచేయగలరని తాము విశ్వసిస్తున్నట్టు నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ శ్రీ నహార్ చెప్పారు.

ముఠాతత్వం వ్యాధివలె వ్యాపించినదని, మధ్యంతరం ఎన్నికలకు రాష్ట్ర కాంగ్రెసు అభ్యర్థుల జాబితాలోని మార్పులలో దీని రూపం ప్రత్యక్షంగా కనబడుతున్నదని ఆయన చెప్పారు.

రాష్ట్ర కాంగ్రెసును విచ్ఛిన్నం చేస్తున్న ఈ వ్యాధికి వ్యతిరేకంగా తాము పోరాడగలమని కూడా ఆయన అన్నారు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగించిన శ్రీమతి పూర్ణి ముఖర్జీ తమ బాధాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు ఓర్పుతో విన్నారని దానిపై తాము సంతృప్తి చెందామని అన్నారు.

రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలను తాను పరిశీలిస్తానని కాంగ్రెసు అధ్యక్షుడు స్పష్టమైన హామీ నిచ్చారని కూడా ఆమె చెప్పారు.

తమ కోర్కెలు తీరని పక్షంలో మరికొందరితో కలసి తాము (తిరుగుబాటు దారులు) కాంగ్రెసునుంచి విడిపోగలరని కేంద్ర నాయక వర్గంలో ఒక దురభిప్రాయం కలదని ఈ ఇద్దరు నాయకులు తెలియచేశారు.

అటువంటి ప్రసక్తి లేదు సరికదా, రాష్ట్ర కాంగ్రెసును తీర్చిదిద్దడానికి తాము సాధ్యమైనంత వరకు కృషి చేయగలమని, ఈ విషయాన్ని కాంగ్రెసు అధ్యక్షుడికి స్పష్టంగా వివరించామని కూడా వారు చెప్పారు.

ఈ ముఠాతత్వాన్ని ఎదుర్కొనడంలో విఫలమై, కాంగ్రెసును వదలి వేయడమే మేలని అట్టి చర్యకు ఒడగట్టిన శ్రీ అజయ్ ముఖర్జీ వలె తాము నిరాశావాదులం కామని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీమతి ముఖర్జీ చెప్పారు.

అప్పటి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అడ్‌హాక్ కమిటీని నియమించినపుడే ఇదివరలోనే, రాష్ట్ర కాంగ్రెసులో ఎక్కడో, ఎవో లోపమున్నదనే విషయాన్ని కేంద్ర నాయకత్వం గుర్తించినదని ఆమె చెప్పారు.

కనుక, తమ ఆందోళన కొత్తది కాదని, పాత దాన్ని కొనసాగించడమేనని ఆమె చెప్పారు.

తమ ఇబ్బందులను తొలగించగలరని కాంగ్రెసు అధ్యక్షుని పట్ల తమకు పూర్తి విశ్వాసం కలదని కూడా ఈ ఇద్దరు నాయకులు తెలియజేశారు.

రాష్ట్ర పోలీసుశాఖ ఉన్నత పదవులలో పెద్దఎత్తున మార్పులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 23—ఉన్నత పదవులలో పెద్దఎత్తున మార్పులు చేయడంతో రాష్ట్రంలో పోలీసుశాఖ మరింత పటిష్ఠం కానున్నది.

కనీసం ఇద్దరుసమర్థవంతులైన డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను ఇతర శాఖల నుంచి నియమించడం జరుగుతున్నది. వారు అయా శాఖలలో పెక్కు కాలంగా పని చేస్తున్నారు.

సిటీ స్పెషల్ బ్రాంచి డిప్యూటీ కమిషనర్ శ్రీ బలరాజ్ ముదలియార్‌ను ప్రభుత్వం వరంగల్ రేంజి పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా శ్రీ నారాయణస్వామి స్థానే ప్రమోట్ చేసినట్టు తెలుస్తున్నది. స్టేట్ క్రైం బ్రాంచి సూపరింటెండెంట్ శ్రీ ఆనందరాయం కూడా ప్రమోట్ చేసి అనంతపురం రేంజి డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా నియమించినట్టు తెలుస్తున్నది.

శ్రీ బలరాజ్ స్థానే శ్రీ జి.కె. రెడ్డి నియమితులు కానున్నట్టు తెలుస్తున్నది.

ఉన్నత పదవులలో పెద్దఎత్తున మార్పులు చేసిన దృష్ట్యా రైల్వే ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పాటిల్‌ను సీ. ఐ. డీ, రైల్వేల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా నియమించడం జరిగింది. ప్రస్తుతం ఈ స్థానంలో వున్న శ్రీ శ్రీనివాసన్ శ్రీ పాటిల్ స్థానంలో నియమితులయ్యారు.

పోలీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎల్. జె. విక్టర్‌ను రైల్వేలకు బదిలీ చేయడం వల్ల ఏర్పడిన ఖాళీలో శ్రీ రామచంద్రారెడ్డి నియామకం కావచ్చు.

రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం

అవసరమైతే అడ్‌హాక్ ట్రిబ్యునల్ ఏర్పాటుకు మంత్రి హామీ

న్యూఢిల్లీ, జులై 23— రైల్వే ఉద్యోగుల సంఘాలతో జరపగల చర్చలలో ఒప్పందం కుదరని అంశాలను అడ్‌హాక్ ట్రిబ్యునల్‌కు నివేదించడానికి రైల్వే మంత్రిత్వశాఖ నిశ్చయించింది.

రైల్వేల సహాయమంత్రి శ్రీ పరమశివం నేడు లోకసభలో ఈ మేరకు విస్పష్టమైన ప్రకటన చేశారు.

రైల్వే ఉద్యోగుల 27 కోర్కెల గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

రైల్వే కార్మికుల కోర్కెలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎట్టి మార్గాన్ని అవలంబించనున్నదో తెలియజేయాలని శ్రీ లనందన్ నంబియార్ కోరారు.

ఎనిమిది గంటల పనిలో సహా రైల్వే కార్మికుల కోర్కెలను మధ్యవర్తిత్వానికి పంపడంలో రైల్వే మంత్రిత్వశాఖ అభ్యంతరాలేవో తెలుపగలరా? అని శ్రీ వి. శంకర్ శర్మ ప్రశ్నించారు.

విజయవాడలో హరిజన క్రైస్తవ మహాసభ

("ఆంధ్రజ్యోతి" ప

"యథార్థవాది ప్రభుత్వ విరోధి"

"ఆంధ్రజ్యోతి"ని బ్లాక్ లిస్టులో చేర్చడంపట్ల ప్రజల తీర్పు

"బ్లాక్ లిస్టు"లో ఆంధ్రుల అభిమాన పత్రిక "ఆంధ్రజ్యోతి"ని చేర్చడం ప్రజా శ్రేయస్సుకు, పత్రికాస్వాతంత్ర్యానికి తీరని అవమానం.

ప్రభుత్వంవారి ఈ తొందరపాటుచర్య తుత్తినదైనదిగా తోస్తున్నది. ఈ చర్యవలన ప్రముఖ జాతీయవాది, పత్రికా నిర్వహణలో ఆరుంతి తరిగిన, ప్రజాప్రాభవాలుకలిగి, పత్రికారంగంలో మకుటం లేని సాటి రాని జ్యోతిగా వెలుగుచున్న శ్రీ నార్ల వెంకటేశ్వరరావు మీద వ్యక్తిగతంగా తీరని మచ్చ కల్పించబూనినట్టు కనిపిస్తున్నది. యథార్థవాది ఈనాడు ప్రభుత్వ విరోధి అవుతున్నట్టుపున్నది.

నార్లవారి కలంనుంచి అమృతమయమైన రచనలు వెలువడినంతకాలం, మంచిని అర్థం చేసుకోగల సహృదయ ప్రజానీకం అభిమానం వున్నంతకాలం ఏ ప్రభుత్వము "బ్లాక్‌లిస్టు"ల ద్వారా "ఆంధ్రజ్యోతి"ని ఏమీ చెయ్యలేదు.

పచ్చిపులుసు రామలింగం,
గౌరవ కార్యదర్శి, చాంబర్ ఆఫ్ కామర్స్, గుంటూరు.

"మేధావుల దాడి తప్పదు!"

"ఆంధ్రజ్యోతి"ని బ్లాక్ లిస్టులో చేర్చడం శోచనీయం కాకీయ మగుట.

రాష్ట్రప్రభుత్వం పత్రికల విషయంలో పునరాలోచించి, ధర్మమార్గాన్ని అవలంబించగలదని ఆశిస్తున్నాను. కాని వారు విద్యాధికులు. మేధావులు కాకిడి తప్పదు.

ఆర్. టి. వి. పాయ్,
ప్రిన్సిపాల్, శ్రీ సప్తగిరి కృంగనివాస్ విద్యానిలయం, కోనూరు.

"వ్యంగ్యచిత్రాల ప్రభావం"

ప్రభుత్వం ఇంకా తన "బ్లాక్‌లిస్టు"ను ఉపసంహరించుకోలేదు. అందుకు కారణం సంపాదకులదగ్గర ఐకమత్యం లేక పోవడమే!

"బ్లాక్‌లిస్టు" పత్రికా స్వాతంత్ర్యానికే విరుద్ధం. ముఖ్యంగా మీరిన్నట్టు వ్యంగ్య చిత్రాల ప్రభావంకూడా "బ్లాక్‌లిస్టు"పైన ఎక్కువగా ఉన్నది.

శ్రీరామ లక్ష్మీనారాయణమూర్తి,
సంపాదకుడు, "ఆనందవర్తిని". ఖమ్మం.

"తస్మాత్ జాగ్రత!"

సుప్రసిద్ధ జాతీయవాది నార్ల వెంకటేశ్వరరావుగారి సంపాదకత్వాన నడిచే "ఆంధ్రజ్యోతి"ని బ్లాక్‌లిస్టులో చేర్చడం నూటికి నూరుపాళ్ళు పాకిస్తదృష్టిని ప్రదర్శించడమేకాని వేరేమీ కాదు. ప్రభుత్వ పక్షానికి ఎంతపాడుకుందా దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అవసరమైనప్పుడు నిశితమైన విమర్శలు చేయడం "ఆంధ్రజ్యోతి"కి ప్రధానలక్షణం. అభివృద్ధికరమైన సూచనలు, సలహాలు నిష్కర్షగా ఇవ్వడం దాని ప్రత్యేకత. నిర్భీతితో కులమత సంఘ వ్యతిరేక శక్తులను, నిరంకుశ స్వభావులను నిశితంగా విమర్శిస్తూ వుండడంలో ఏనాడు వెనుకంజవేసి ఎరగదు.

సంపాదకులుగా శ్రీ నార్ల దేశానికి, జాతీయతకు చేసిననేవ, త్యాగం, ప్రదర్శించిన ధైర్యం ఇంతలోనే ప్రభుత్వం మరచిపోయినదంటే, ఈ సంకుచిత దృష్టిని ఏమనాలో అర్థంకావడంలేదు!

ఈ ప్రెస్ బిల్లే కనక దురాతశంగా చట్టమైతేమాత్రం ప్రజాస్వామ్యానికి అంత్యక్రియలుజరిగినట్టే. నిరంకుశత్వానికి పట్టాభిషేకం చేసినట్టే, సద్విదూషకులు స్వస్తి చెప్పినట్టే.

బ్లాక్‌లిస్ట్‌లో వున్న పత్రికలకే ఈఅపకారం జరుగుతుందని ఇతర పత్రికలుకాని, ప్రజాసంస్థలుకాని ఈ విషయంలో నిర్లక్ష్యం చూపాయంటే ముప్పుందు ఈ నిరంకుశత్వానికి ప్రతి ఒక్కరు బలికాక తప్పదని ప్రజాస్వామ్యవాదు లందరు ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది!

తస్మాత్ జాగ్రత!

తుమ్మల గోపాలకృష్ణయ్య,
ప్రెసిడెంటు, ఆంధ్రప్రదేశ్ హైర్‌వర్కింగ్ రైస్‌మిల్లర్స్‌అసోసియేషన్, కూచిపూడి, గుంటూరు జిల్లా.

'ఇప్పటికయినా మించిపోలేదు'

ఏదో నెపంతో "ఆంధ్రజ్యోతి"ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు "బ్లాక్‌లిస్టు"లో చేసి రహస్య సర్క్యులరుని పంపారు. దానిపై ప్రజాందోళన జరిగినది. ముఖ్యమంత్రిగారు తమ సమాధానంలో ఇందుకు సరయిన కారణం చెప్పలేదు.

పొరపాట్లు చేయడం మానవసహజం. దానిని సరిదిద్దుకోవడంలోనే విజ్ఞత వున్నది. ప్రభుత్వంవారు తమ తప్పిదాన్ని గ్రహించడానికి ఇప్పటికయినా మించిపోలేదు. "ఆంధ్రజ్యోతి"ని బ్లాకులిస్టు నుంచి వెంటనే తొలగించగలరని ఆశిస్తున్నాను.

మల్లాది వెంకటసుబ్బమ్మ,
బాపట్ల, గుంటూరు జిల్లా.

కళాకారులకు విజ్ఞప్తి

"ఆంధ్రజ్యోతి"రాజకీయ, సాంస్కృతిక, కళా రంగాలలో నిత్యం జరిగే వార్తలను రాష్ట్రంలోని అన్ని తాలూకా, గ్రామ, పట్టణ ప్రజలకు అందజేస్తున్నది.

"ఆంధ్రజ్యోతి"ని రాష్ట్ర ప్రభుత్వంవారు బ్లాక్‌లిస్టులో చేర్చడం చాల అన్యాయం. మంత్రి వర్గం సభ్యులు, శాసన సభ్యులు కృషిచేసే దానిని బ్లాక్ లిస్టునుంచి తొలగించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్రంలోను కళాకారులందరు "ఆంధ్రజ్యోతి"ని బ్లాక్‌లిస్టునుంచి తొలగించడానికి కృషి చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎల్. వి. కృష్ణారెడ్డి,
అధ్యక్షుడు,
కాళిదాస కళారాధన సమితి, కావలి.

"ప్రజాస్వామ్యానికి సవాల్"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని పత్రికలను బ్లాక్‌లిస్టులోచేర్చి అందులో "ఆంధ్రజ్యోతి"ని ప్రథమ స్థానంలో వుంచడంచూచి ఆశ్చర్యకరికుడినయాను. ఈ ప్రభుత్వ నిర్ణయం ప్రజాస్వామ్యానికే సవాల్. దీనిని ఎదుర్కోవడం ప్రజలు, సంస్థల కర్తవ్యం.

బి. ఎస్. ఆర్. వి. ఎస్. మూర్తి,
కార్యదర్శి, ఆంధ్రకేసరి యువజన సమితి, రాజమండ్రి.

"పరిస్థితిని గ్రహించండి"

"ఆంధ్రజ్యోతి" దిన పత్రికను రాష్ట్ర ప్రభుత్వం "బ్లాక్ లిస్ట్"లో చేర్చినదనే వార్త పత్రికలో చదివి ఆశ్చర్యపడని ఆంధ్రుడు లేడనడంలో అతిశయోక్తిలేదు.

తెలుగు పత్రికా ప్రపంచంలో నాటి "ఆనవాలి" మొదలు నేటి "ఆంధ్రజ్యోతి" వరకు నార్లవారి సాహిత్యసేవలకుగల విశిష్ట స్థానం లోకవిదితం.

రచయితగ, సంపాదకులుగ వారి రచనలు విశ్వమానవ కళ్యాణానికి, శాంతి సౌభాగ్యాలకు, ప్రజాస్వామ్య పరిరక్షణకు, దేశ సౌభాగ్యానికి, జాతి, మత, కుల, వర్గ రహిత సమాజ నిర్మాణానికి దోహదకారులు అనే విషయం నిర్వివాదాంశం.

ముఖ్యంగా నార్లవారి సంపాదకీయాలు ప్రజలను, ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యంలో వారి కర్తవ్యం ప్రబోధించే రీతిలో వుంటాయి. అవి నిజంగా మణిపూసలు.

"ఆంధ్రజ్యోతి" దిన దిన ప్రవర్ధమానమయి ఆంధ్ర ప్రజానీకానికి చేస్తున్న సేవ మరువరానిది. ఇట్టి పత్రికను "బ్లాక్‌లిస్టు"లో చేర్చడం శోచనీయం.

నేటికైనా యదార్థ పరిస్థితులను గ్రహించి "ఆంధ్రజ్యోతి"ని "బ్లాక్‌లిస్టు" నుంచి తొలగించడం రాష్ట్రప్రభుత్వం ప్రథమ కర్తవ్యం.

ఆచార్య నూతి నారాయణరావు,
హైదరాబాద్.

"ఆంధ్రజాతికి అవమానం"

"ఆంధ్రజ్యోతి"ని రాష్ట్ర ప్రభుత్వం బ్లాక్‌లిస్టులో చేర్చడం చాలఆశ్చర్యకరమైన, విషాదకరమైన విషయం.

"ఆంధ్రజ్యోతి"ని ఈ విధంగా అవమానపరచడం ఆంధ్రప్రజానీకాన్ని, ఆంధ్ర ప్రజాభిప్రాయాన్ని అవమానపరచుటయే కాగలదు.

ఆంధ్ర ప్రజాభిప్రాయాన్ని మన్నించి "ఆంధ్రజ్యోతి"ని వెంటనే బ్లాక్‌లిస్టునుంచి తొలగించవలెనవి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చలమాల కనకదుర్గ,
సంజీవనగరు, నందిగామ.

"వేచి చూదాం"

"ఆంధ్రజ్యోతి"ని బ్లాక్ లిస్టులో చేర్చడం జనసందంధళాళి అవివేకపు చర్య. కొందరు మంత్రులు ప్రజాస్వామ్య విరుద్ధగ పత్రికలపై తమ కోపం చూపడం భరింపరానిది.

"ఆంధ్రజ్యోతి"ని బ్లాక్‌లిస్టులో చేర్చినంత మాత్రాన ప్రజలలో దాని విలువ ఏమాత్రం తగ్గదు. అడ్వర్‌టయిజ్‌మెంట్సు ఇవ్వనంత మాత్రాన "ఆంధ్రజ్యోతి" అగిపోదు.

ఈ తొందరపాటు చర్యను తక్షణమే ఉపసంహరించుకోనడం ప్రభుత్వం తక్షణ కర్తవ్యం.

ఆంధ్ర ప్రదేశ్‌లో నియంతృత్వం వున్నదో లేక ప్రజాస్వామ్యం వున్నదో వేచి చూదాం.

జె. బి. జి. సుందరరావు,
రెంటచింతల.

"ఇంగితం"

"ఆంధ్రజ్యోతి"ని బ్లాక్‌మెయిల్ చేయడంలో ప్రభుత్వం కృతకృత్యం అయేదికల్ల. "ఆంధ్రజ్యోతి"ని, "లింక్", "పేట్రియట్" పత్రికలను "బ్లాక్ లిస్టు" నుంచి తొలగించి ప్రభుత్వంవారు ఇప్పటికయినా తమ ఇంగిత జ్ఞానాన్ని ప్రదర్శించుకోగలరని ఆశిస్తున్నాను.

పి. బి విజయకుమార్,
వర్కర్. బర్మా క్యాంప్, కొత్తగూడెం కాలరీస్ పోస్టు, ఖమ్మంజిల్లా.

"ప్రభుత్వం ఊహ"

బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం, అర్థరహిత కారణాలతో "ఆంధ్రజ్యోతి"ని "బ్లాక్ లిస్టు"లో వుంచడం మాకు చాలా ఆశ్చర్యాన్ని కలుగచేసినది.

ప్రభుత్వాన్ని సమస్త వార్తాపత్రికలు, పత్రికా రచయితలు పొగడాలని రాష్ట్ర ప్రభుత్వం బహుశా ఊహిస్తూ వుంటుంది.

స్వాతంత్ర్య ప్రియులంతా ఈ చర్యకు విరుద్ధంగా వార్తా పత్రికల వ్వేవును అరికట్టే విధానాన్ని ఖండించాలి.

ఎస్. తిరుపతిరావు,
కాకినాడ.

"అంధకారతనం"

"ఆంధ్రజ్యోతి"పై ప్రభుత్వం తీసుకొన్న చర్య ప్రభుత్వం విరికితనాన్ని, అసమర్థతను చాటుతుంది, మీ సంపాదకీయాలు మన ప్రభుత్వానికి సవాల్.

విప్పకపారంగా, నిశితంగా వ్యవహరించే "ఆంధ్రజ్యోతి"ని తదితర జాతీయ పత్రికలను "బ్లాక్‌లిస్టు"లో చేర్చడం అనుచితచర్య అనికతప్పదు. పత్రికా స్వాతంత్ర్యంపైన ప్రభుత్వం తీసుకొంటున్న ఈ చర్య మన రాష్ట్ర ప్రభుత్వ అంధకారతనాన్ని రుజువు చేస్తుంది.

మావూరి వెంకటనారాయణ,
అనకాపల్లి.

"ప్రజాభిప్రాయాన్ని గౌరవించండి"

రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ "బ్లాక్ లిస్టు" వ్యవహారంలో ఇంత మొండిపట్టు పట్టడం ఏదో ప్రమాదాన్ని, కీడును సూచిస్తున్నది, అందునా, ఇప్పుడువున్న తెలుగు పత్రికా సంపాదకులకు గుడుతుల్యుడు, పూజ్యుడు, ప్రముఖ జాతీయవాది, సుప్రసిద్ధ రచయిత శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారి సంపాదకత్వాన వెలువడుతున్న "ఆంధ్రజ్యోతి"ని కూడా "బ్లాక్‌లిస్టు"లో చేర్చడం, పునరాలోచించి ఉపసంహరించుకోమని పలువురు మిత్రులు చేస్తున్న సూచనలను లక్ష్యం చేయకపోవడం చూస్తే శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారిలో రాజకీయ చతురత లోపించడమే కాక, పెడత్రోవను పోతున్నదా అని అనిపిస్తోంది.

పత్రికలను తమ అడుపాజ్ఞలలో వుంచుకొని, తమ రాజకీయ స్వప్రయోజనాలకు సాధనాలుగా ఉపయోగించుకోవడానికి అనువుగా ప్రెస్సు బిల్లును శాసనసభలో పెట్టి శాసనం చేయించడానికి ప్రయత్నించడం మరింత ఆందోళనకు అవకాశం ఇస్తున్నది.

త్యాగాలు చేసి, నెత్తురు, ప్రాణాలు ధారపోసి సంపాదించుకున్న దేశ స్వాతంత్ర్యంలో వాక్ స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం ప్రజా స్వామికానికి ముఖ్యమయినవిగా భావించి రాజ్యాంగ రీత్యా సంపాదించుకున్న ప్రాథమిక పౌర హక్కులకు సయితం భంగం కలిగించే చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని కాంగ్రెసు ప్రభుత్వం ప్రవేశపెట్టడానికి ప్రయత్నించడం దురదృష్టమే కాదు, వినాశకరంకూడా.

ప్రజాభిప్రాయాన్ని గౌరవించి ముఖ్యమంత్రి గారు ఈ వ్యవహారాన్ని పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను.

బి. వెంకట కృష్ణయ్య,
శ్రీకాకుళం.

"ప్రజాస్వామ్యంలో"

"ఆంధ్రజ్యోతి"ని బ్లాక్‌లిస్టులో చేర్చడం ప్రజాస్వామ్యం అనే జ్యోతిని ఆర్పివేయడమే అవుతుంది. కనుక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే "ఆంధ్రజ్యోతి"ని బ్లాక్ లిస్టునుంచి తొలిగించాలి.

దామర్ల సీతారామయ్య,
మంగళగిరి, గుంటూరు జిల్లా.

'మంచి అన్నది పెంచుమన్నా'

నార్లవారి అధ్యక్షాన నడుస్తూ దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతున్న "ఆంధ్రజ్యోతి"ని ప్రభుత్వం బ్లాక్‌లిస్టులో చేర్చడం తొందరపాటుతో కూడినచర్య. ఇది ముందురోజులలో పత్రికా స్వాతంత్ర్యాన్ని పూర్తిగా మట్టుపెట్టే చర్యమాత్రమే అవుతుంది.

ఇప్పటికయినా ప్రభుత్వం తన మొండిపైఖరిని విడనాడి "ఆంధ్రజ్యోతి" ని తన బ్లాక్ లిస్టులో నుంచి తొలగించి పత్రికా ప్రపంచంలో మంచి అనిపించుకొనడం మంచిది.

ఎం. రవిశంకర్,
గురజాల, గుంటూరు జిల్లా.



వ్యవసాయరంగంలో ప్రయోజనకరమైన పరిశోధనలు జరిపిన నిపుణులకు మొన్న ఢిల్లీలో "రఫీ అహమ్మద్ కిద్వాయ్ స్మారక బహుమతు"లను ప్రధాని ఇందిరా గాంధి పంచిపెట్టారు. డాక్టర్ పుష్కరనాథ్ బహుమతిని స్వీకరిస్తున్న దృశ్యం

చెకోస్లోవాకియాలో శిఖరాగ్ర సమావేశానికి రష్యా అంగీకారం

ఉభయ దేశాల కమ్యూనిస్టు పార్టీల మధ్య విస్తృత స్థాయిని చర్చలు జరగాలని మాస్కో సూచన

ప్రతినిధివర్గాల నిర్మాణంపై ప్రాగ్ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు

మాస్కో, జులై 23—

చెకోస్లోవాకియాలో చెక్ నాయకులతో శిఖరాగ్ర సమావేశం జరపడానికి తాను అంగీకరించినట్టు నిన్న రాత్రి సోవియెట్ యూనియన్ ప్రకటించింది.

చెకోస్లోవాక్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం ప్రెసీడియం అభిమతానికి అనుగుణంగా చర్చలకై చెకోస్లోవాకియా వెళ్లడానికి సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ పోలిట్ బ్యూరో సమ్మతించినట్టు అధికార వార్తా సంస్థ టాస్ వెల్లడించింది.

ఇట్టి సమావేశం మాస్కోలో కాని, కీవ్ వేదా ఎల్‌వోవ్‌లో కాని జరపాలని క్రిందటి శుక్రవారంనాడు రష్యా సూచించిన విషయం పాఠకులకు విదితమే.

అయితే, ఈ సమావేశం ఎప్పుడు జరగనున్నదీ నిన్నరాత్రి వెలువడిన ప్రకటన తెలుపలేదు.

చెకోస్లోవాక్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం ప్రెసీడియం తరపున సోవియెట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం పోలిట్ బ్యూరో తరపున ప్రతినిధులు హాజరు కావడానికి వీలు కలగగలదన్న ఉద్దేశంతో చెకోస్లోవాకియాలో సమావేశం జరపడానికి క్రెమ్లిన్ అంగీకరించినట్టు ఈ ప్రకటన వివరిస్తున్నది.

రెండు దేశాలలోని పాలకపక్షాల సమగ్ర సమావేశాన్ని జరపాలని సోవియెట్ యూనియన్ పట్టుదల చూపడంలో అంతర్యం ప్రాగ్ అగ్రనాయకులకు తమ అనుచరుల నుంచి ఎంతమేరకు అండదండలు లభిస్తున్నవో తెలుసుకొనడమేనని మాస్కో, ప్రాగ్‌లలోని పెక్కుమంది పరిశీలకులు భావిస్తున్నారు. ఇట్టి సమావేశం జరపడం కమ్యూనిస్టురాజ్యాల చరిత్రలో అపూర్వమైన సంప్రదాయం కాగలదని వారు అభిప్రాయపడుతున్నారు.

చెకోస్లోవాకియా పార్టీ ప్రెసీడియంలోని కొందరు సభ్యులు తమ దేశపు ప్రజాస్వామికీకరణ కార్యక్రమంపై రష్యన్‌లతో సామరస్యపూర్వకమైన ఒప్పందాన్నికుదుర్చుకొనడానికి సుముఖులై వుండగా పార్టీ ప్రథమ కార్యదర్శి అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్, ఆయన ముఖ్య సహోద్యోగులు దృఢమైఖరిని అవలంబిస్తున్నట్టు తెలుస్తున్నది.

జులై 25 వ తేదీన శిఖరాగ్ర సమావేశం

చెక్ పార్టీ కార్యదర్శి అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్, సోవియెట్ పార్టీ కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్‌ల మధ్య జులై 25 వ తేదీ గురువారంనాడు సమావేశం జరగవచ్చునని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

ప్రతినిధి వర్గాల విషయమై ఇప్పటికీ విభేదాలు

ప్రాగ్, జులై 23— సోవియెట్, చెకోస్లోవాక్ కమ్యూనిస్టు పార్టీ నాయకులమధ్య సమావేశంపై సంపూర్ణమైన ఒప్పందం కుదిరిన సూచనలు నిన్నరాత్రి వరకు ఇక్కడ కానరాలేదు.

పదకొండు మంది సభ్యులలో కూడిన తమ పార్టీ పోలిట్ బ్యూరోకు, చెకోస్లోవాక్ పార్టీ ప్రెసీడియంకు మధ్య చెకోస్లోవాకియాలో చరిత్రాత్మకమైన సమావేశం జరపడానికి అంగీకరించినట్టు సోవియెట్ యూనియన్ ప్రకటించింది.

కాని, విస్తృత సమావేశం జరపాలన్న సోవియెట్ ప్రతిపాదనను చెకోస్లోవాక్ పార్టీ ఆమోదిస్తూ, ప్రతినిధి వర్గాల స్వరూపాలపై ప్రత్యామ్నాయమైన ప్రతిపాదనలను సమర్పించినట్టు ప్రాగ్‌లోని అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

పార్టీలోని కొన్నివర్గాలు తూర్పుప్రాంతమైన స్లొవాకియాలోని కోసిచె అనుప్రదేశం శిఖరాగ్రసభకు అనువైనదనినూచిస్తున్నాయి.

ప్రతినిధివర్గాల స్వరూపంపై నిర్ణయం జరిగేవరకు సమావేశస్థలి విషయమయి ఎట్టి పరిష్కారం కుదరబోదని ఈవర్గాలున్నట్టు చెప్తున్నాయి.

చెకోస్లోవాకియాలో రష్యన్ సేనల సమస్య

పశ్చిమ జర్మనీ సరిహద్దు వెంబడి చెకోస్లోవాకియాలో సోవియెట్ సేనలను నియమించడానికి అంగీకరించాలన్న సూచనను సోవియెట్ యూనియన్ పునరుద్ఘాటించినట్టు నిన్న రాత్రి ఇక్కడ అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

నిన్న చెకోస్లోవాక్ అధికారులకు అందజేసిన సోవియెట్ అధికార పత్రంలో ఈ విషయాన్ని పొందుపరచినట్టు తెలుస్తున్నది.

చెక్ పార్టీ కొత్త నాయకత్వం వార్సా సంధి రక్షణ వ్యవస్థను దుర్బలం కావించి, సోషలిస్టు కూటం భద్రతకు భంగకరమైన ముప్పు కలిగే పరిస్థితిని సృష్టించినట్టు సోవియెట్ యూనియన్ తిరిగి ఆరోపించింది.

చెకోస్లోవాకియాకు సోవియెట్ నిరసన

పశ్చిమ రాజ్యాలు, ముఖ్యంగా పశ్చిమ జర్మనీలుకుబడికి లొనౌతున్నందుకుచెకోస్లోవాకియాకు నిన్న సోవియెట్ యూనియన్ నిరసన తెలిపింది.

క్రిందటి వారంలో చెకోస్లోవాకియాలో పశ్చిమ రాజ్యాల ఆయుధాలు లభ్యం కావడానికగల కారణాలను తెలియజేయాలని కూడా మాస్కో కోరినట్టు ఇక్కడ అభిజ్ఞవర్గాలు వెల్లడించాయి.

చెకోస్లొవాకియాకు అక్రమంగా ఆయుధాలను సరఫరా చేయడానికి పశ్చిమ జర్మనీ జాత్యంహకార పూరిత సంస్థలకు అవకాశమిస్తున్నట్టు సోవియెట్ కమ్యూనిస్టు పత్రిక "ప్రావ్దా" ఆరోపించింది.

చెక్ సరిహద్దులో పశ్చిమ జర్మనీ సైనిక విన్యాసాలు

బాన్, జులై 23— చెకోస్లోవాక్ సరిహద్దు సమీపాన జరపదలచిన సైనిక విన్యాసాల స్థలాన్ని, తేదీని మార్చే విషయమై పరిశీలించాలని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ కీసింగర్ నిన్న రక్షణమంత్రి హెర్బర్ట్ వ్రోడర్‌ను కోరాడు

సైనిక విన్యాసాలను నిలుపుదల చేయాలన్న తమ సూచనను క్రిస్టియన్ డెమొక్రాట్ రక్షణమంత్రి నిరాకరించినందున మిశ్రమ ప్రభుత్వంలోని సోషల్ డెమొక్రాటిక్ పార్టీ తీవ్ర విమర్శలు చేయగా ఛాన్సలర్ ఇట్టి ప్రతిపాదన చేసినట్టు తెలితావచ్చింది.

వార్సా సంధి రాజ్యాలు చెకోస్లోవాకియాలో సాయుధ జోక్యం చేసికొనడానికి ఈ సైనిక విన్యాసాలను సాధనగా వినియోగించుకొనగలవన్న భయాందోళనలు వ్యక్తం చేయబడ్డాయి.

అమెరికాకు రష్యా హెచ్చరిక

మాస్కో, జులై 23— చెకోస్లోవాకియా వ్యవహారాలలో ఎట్టి జోక్యం చేసికొనరాదని అమెరికాను, ఇతర పశ్చిమ రాజ్యాలను నిన్న సోవియెట్ యూనియన్ హెచ్చరించింది.

కమ్యూనిస్టుకూటంనుంచి దూరంకావడం చెకోస్లోవాకియాకు శ్రేయస్కరం కాదని కూడా మాస్కో ఉద్ఘోషించింది.

శ్రీ రస్క్ ఆక్షేపణ

వాషింగ్టన్, జులై 23— చెకోస్లోవాకియాలో సంభవిస్తున్న పరిణామాలతో అమెరికాకు సంబంధం కలదని విందారోపణ గావించడాన్ని మాస్కో కొనసాగిస్తున్నందున నిన్న అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ సోవియట్ రాయబారికి తన నిరసన తెలియజేశారు.

సోవియట్ ఆరోపణలకు సంజాయిషీ తెంపాలని శ్రీ రస్క్ కోరారు.

చెకోస్లోవాకియా పరిణామాలపై అమెరికా-రష్యాల మధ్య దౌత్య స్థాయిని సంప్రతింపులు జరగడం ఇదే ప్రథమం.

బల్గేరియాలోని అల్బేనియా రాయబారి బహిష్కరణ

బాన్, జులై 23— విచ్ఛిన్నకర చర్యలలో నిమగ్నమై వున్నారన్న కారణంపై అల్బేనియా రాయబారి శ్రీ దెలోదారీనిని, అయిదుగురు దౌత్యకార్యాలయోద్యోగులను బహిష్కరిస్తూ నిన్న బల్గేరియా ఉత్తరువు చేసినట్టు సోఫియా రేడియో ప్రకటించింది.

బల్గేరియా భద్రతకు హానికరం కాగల సమాచారాన్ని అల్బేనియన్‌లు సేకరించినారని వెలువడిన అధికార ప్రకటనను ఈ రేడియో ఉదహరించింది.

పశ్చిమ జర్మనీ సైనిక విన్యాసాల వాయిదా

బాన్, జులై 23— చెకోస్లోవాకియా సరిహద్దు సమీపాన వచ్చే సెప్టెంబర్‌లో జరపదలచిన సైనిక విన్యాసాలను వాయిదా వేయడానికి లేదా మరొక ప్రాంతానికి బదిలీ చేయడానికి నిన్నరాత్రి పశ్చిమ జర్మనీ నిశ్చయించింది.

విజయవాడ, జులై 23— స్థానిక శ్రీవిద్యా నికేతన్‌లో 25 వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు శ్రీ కె. రామకోటేశ్వరరావు "ఇండియా-రష్యా" అనే విషయం గురించి తమ రష్యా పర్యటనానుభవాల గురించి ఉపన్యసిస్తారు. నికేతన్ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహం అధ్యక్షత వహిస్తారు.

దక్షిణ వియత్నాంలో తిరిగి సంఘర్షణలు

దానాంగ్ స్థావరంపై గెరిల్లాల దాడి

దానాంగ్, జులై 23—

వియత్నాంగెడబాలు నిన్నరాత్రి ఇక్కడ బ్రహ్మాండమైన అమెరికన్ నౌకా స్థావరంపై అగ్నివర్షం కురిపించాయి.

గెరిల్లా బలాలు ఈ కేంద్రంలోని వైమానిక స్థావరంపై 35 రౌండ్ల కాలిష్నికాల్పులు జరిపాయి.

ఈ ఉత్తర సైనిక స్థావరంలోని నౌకా ప్రధాన కేంద్రాన్ని కూడా వియత్నాంగెడబాలు అయిదు రౌండ్ల కాల్పులకు గురిచేశాయి.

ఈ సంఘటనలో కలిగిన నష్టాలు స్వల్పమైనవని. ఇంకా పూర్తి వివరాలు అందలేదని ఇక్కడ అమెరికా నౌకాదళ ప్రతినిధి చెప్పారు.

మూడు వారాల తర్వాత దానాంగ్ స్థావరంపై శతఘ్నిదాడిజరగడం ఇదే ప్రథమం.

దక్షిణ వియత్నాం పోరాటంలో అయిదు వారాల విరామం తర్వాత కొన్నిచోట్ల తిరిగి దాడులు ప్రారంభమైనట్టు వార్తలు అందాయి.

పశ్చిమ వియత్నాంలోను, మెకాంగ్ డెల్టాలోను సంఘర్షణలు తిరిగి చెలరేగినట్టు సైగాన్‌కు సమాచారం అందింది.

సైగాన్‌లో ఇతర ప్రాంతాలలో దౌర్జన్య కాండ కూడా అధికమైంది.

సైగాన్‌కు ప్రెసిడెంట్ థియూ పునరాగమనం

సైగాన్, జులై 23— ప్రెసిడెంట్ జాన్సన్‌తోహానలులులో చర్చలనంచి ప్రెసిడెంట్ గుయెన్‌వాన్ థియూ నిన్న తిరిగి ఇక్కడికి చచ్చారు.

అమెరికన్ నాయకునితో తాను జరిపిన చర్చలు పూర్తిగా సంతృప్తికరమైనవని ప్రెసిడెంట్ థియూ పేర్కొన్నారు.

కాగా, హనోయి అధికార పత్రిక "నాన్ డాన్" ఒక ప్రకటనలో అమెరికా మూర్కమణ ఘోర పరాజయాన్ని పొందినప్పుడు ఉత్పన్నంకాగల పరిస్థితిని దక్షిణ వియత్నామ్ ఒక్కటే ఎదుర్కొనవలసి రాగలదన్న అప్రియసత్యాన్ని సైగాన్‌కు ఎరుక పరచడమే హానలులూ చర్చల ముఖ్యోద్దేశమని పేర్కొన్నది.

పారిస్ శాంతిచర్చల సాఫల్యానికి బాంబుదాడులను బేషరతుగా విరమించడం అత్యవసరమని కూడా సంపాదకీయ వ్యాసములో ఆ పత్రిక తిరిగి ఉద్ఘాటించింది.

ప్రెసిడెంట్ థియూ హవాయి నుంచి తిరిగిరాగానే పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ప్రెసిడెంట్ జాన్సన్‌తో ఇరిపిన రెండు రోజుల సమావేశంలో చర్చించని మూడు అంశాల జాబితాలో బాంబుదాడుల విరమణ వకాశాలకు సంబంధించినది ఒకటని తెలిపాడు.

మిగిలిన రెండు అంశాలు ఇవి: దక్షిణ వియత్నాంలో మిశ్రమప్రభుత్వ స్థాపనకాలాలు అమెరికన్ సేనల ఉపసంహరణ.

చర్చలు ప్రారంభం కావడానికి ముందు హానలులూ సమావేశంలో ఈ మూడు అంశాలపై ప్రధానంగా సమాలోచనలు జరగగలవని పెక్కుమంది పరిశీలకులు ఊహాగానం చేశారు.

దక్షిణ వియత్నాం సేనలకు ఆధునిక మారణాయుధాలను సమకూర్చ గంటలు

శ్రీ అక్కమాంబ టెక్స్‌టైల్స్ లిమిటెడ్, వెంకటరాయపురం.

తణుకు.

కంపెనీల చట్టంలోని 640-బి సెక్షన్ కింద

నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు, మండపాక లిమిట్స్, వెంకటరాయపురం, శ్రీ అక్కమాంబ టెక్స్‌టైల్స్ సభ్యులకు ఇందుమూలంగా క్రింది విషయాలు తెలియచేయడమైనది.

1. కంపెనీ మేనేజింగ్ ఏజెంట్స్‌గా మెస్సర్స్ ప్రసాద్ అండ్ కో ప్రస్తుత కాల పరిమితి 31-7-1968 తో పూర్తి అవుతుంది.
2. 20-7-1968 న జరిగిన సర్వ సభ్య సమావేశంలో క్రింద నియామకాలు చేయవలసి నిర్ణయించడమైంది:
   (ఎ) ప్రస్తుతం రోజుల కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా శ్రీ ఎం. హరిశ్చంద్ర ప్రసాద్; మరియు
   (బి) కంపెనీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా శ్రీ ఎం. వెంకటరాయుడు. ఈయనకు లాభాలలో నిమిత్తం లేకుండా సాలుకు కనీసం రు. 50,000 లకు లోబడి, కంపెనీ నికర లాభాలలో 5 శాతం ప్రతిఫలంగా ఇవ్వవలసి వుంటుంది.
3. తత్ఫలితంగా 1-8-1968 నుంచి అయిదేళ్ళ కాలం ప్రతిఫలం లేకుండా మేనేజింగ్ డైరెక్టర్‌గా శ్రీ ఎం. హరిశ్చంద్ర ప్రసాద్, లాభాలలో నిమిత్తం లేకుండా సాలుకు కనీసం రు. 50,000/- లకు లోబడి, కంపెనీ నికర లాభాలలో 5 శాతం ప్రతిఫలంపై జాయ

కడపజిల్లాలో దుర్భిక్షం: తక్షణ సహాయానికై విజ్ఞప్తి

మధిర తాలూకా కూడా ఇక్కట్లకు గురికానున్నట్టు వార్త

కడప, జులై 23—

కడప జిల్లాలో దుర్భిక్ష స్థితి నెలకొన్నట్టు జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎం. దిబ్బారెడ్డి నేడు విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటన ద్వారా వెల్లడయినది.

ఆయన తమ ప్రకటనలో జిల్లాలోని పరిస్థితిని ఈ కింది విధంగా వివరించారు:

"రాయలసీమ దుర్భిక్షం అనంతపురం, చిత్తూరు జిల్లాలలోనే కాదు. కడప జిల్లాలో కూడ విజయతాండవ మాడుతున్నది. అయితే, ఆ యా జిల్లాలకు వున్న కొన్ని రాజకీయ సౌకర్యాలు ఈ జిల్లాకు లేనందున ఇక్కడి ప్రజల పరిస్థితిని వ్యక్తం చేసుకోలేక సతమతమవుతున్నారు.

"వర్షాలు కురవక, పరిస్థితులు రోజు రోజుకు బీభత్స రూపం దాల్చుతున్నాయి. వేడు శనగ, కొర్ర, అరక, వ్రత్తి తదితర ముంగారి పైరులకు ఇప్పటికి నెలకు ముందే విత్తనం వేసి వుండవలసినది. కాని, వర్షాభావంచేత ఆ పైరుల విత్తనం జరుగలేదు. వర్ష సూచనలు కూడ కనిపించడం లేదు.

"ఈ పరిస్థితికితోడు నిత్యం ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోతు పేదల పరిస్థితులు విషమరూపం దాలుస్తున్నాయి. ప్రభుత్వము వెంటనే ఆహారధాన్యాల ధరలను అదుపులోకి తెచ్చి సరసమైన ధరలద్వారా పేద ప్రజానీకాన్ని ఆదుకోవాలి. కూలీలకు పనులను కల్పించాలి.

"జమ్మలమడుగు తాలూకాలో నిర్మించే మైలవరం ప్రాజెక్టుపనిని చురుకుగాసాగిస్తే కూలీలకు పనులు లభ్యంకావడమేకాక దుర్భిక్ష ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే ప్రాజెక్టు నిర్మాణం కూడా సకాలంలో ముగుస్తుంది.

"పులివెందుల కాల్వపథకాన్ని సత్వరమే ప్రారంభించి బావులలో నీరులేక లక్షలలో నష్టపడే తోటల పెంపకందారులయిన రైతుల పరిస్థితిని పరిశీలించి ఆదుకోవాలి.

"కడప జిల్లాలో వర్షాభావంవల్ల ఏర్పడిన ఈ క్లిష్ట స్థితినుంచి ప్రజానీకాన్ని ఆదుకొనే వ్యవహారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపవలదని విజ్ఞప్తి చేస్తున్నాను."

మధిర తాలూకా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మధిర, జులై 23— ఖమ్మం జిల్లా మధిర తాలూకాలో గత రెండు నెలల నుంచి సరయినవర్షాలు లేక ఇప్పటివరకు మరువన్ని, జిలుగుమామిడి, అల్లినగరం, మాచినేనిపాలెం మొదలయిన గ్రామాలతో పాటు మధిరలో కూడా బావులలో నీరు ఇంకిపోయినది.

గ్రామాలలో అరకలను మానుకొని పశువులకు, మనుషులకు నీటిని తెచ్చుకొనే పని లోనేవున్నారు. నేటి వరకు రైతు వ్యవసాయంలో దిగక నీరు తోడుకొనే స్థితిలోనే ఉంటే ప్రజల ఇక్కట్లను చూచేవారే లేకపోయారు. నీటి పారుదలశాఖ మంత్రికి, ప్రభుత్వం వారికి అనేక మంది విజ్ఞప్తులు చేసినప్పటికి ఫలితం లేకపోయినదని ఈ ప్రాంతం ప్రజలు బాధపడుతున్నారు.

తాలూకాలో నీటి పరిస్థితికి ప్రభుత్వం వారు వెంటనే సరయిన చర్యలు తీసుకొనకపోతే గత రెండు సంవత్సరాలలోని కరవు కంటె మించిన దుర్భిక్షస్థితి ఏర్పడగలదని భీతిల్లుతున్నారు.

గార సమితిలో ప్రభుత్వ సహాయం

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

శ్రీకాకుళం, జులై 23— గార పంచాయతీ సమితి గ్రామాలలో అనావృష్టివల్ల నష్టపడిన పేద రైతులకు ఒక్కొక్కరికి వంద రూపాయల వంతున విత్తనాలు, ఎరువులను కొనుక్కొనే నిమిత్తం రు. 49 వేలను బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, అసిస్టెంటు కలెక్టరు శ్రీ అర్జునరావు ఇటీవల ప్రభుత్వం తరపున పంచారు.

విజయవాడసర్కిల్ విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంఘం కార్యవర్గం

విజయవాడ, జులై 23— రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ స్థానిక శాఖ నాలుగవ తరగతి ఉద్యోగులు ఇటీవల సమావేశమై ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు : శ్రీ అర్. సాంబయ్య. ఉపాధ్యక్షులు : శ్రీ ఎం. రాజరత్నం, కార్యదర్శి : శ్రీ టి. వి. రమణారావు. కోశాధికారి : శ్రీ లంకా సుబ్బయ్య. సహాయ కార్యదర్శి : శ్రీ పి. నాంచారయ్య. కార్యవర్గం సభ్యులు : సర్వశ్రీ జి. పానకాలు, డి. వరదరాజులు, పి. కోటయ్య, ఎస్. గిరేశ్వరరావు, జె. లక్ష్మయ్య, టి. సూర్యనారాయణ, జె. లింగయ్య

నల్లజర్లలో "దోవాగ్" వరినారు పెంపకం

తాడేపల్లిగూడెం, జులై 23— పశ్చిమ గోదావరి జిల్లా సాంద్ర వ్యవసాయ పథకం క్రింద నల్లజర్ల పంచాయతీ సమితిలో గల నల్లజర్ల గొట్టపు బావి వద్ద కొత్త పద్ధతిలో ఈ సాయంకాలంలో వరినారు మళ్ళు వేశారు. ఈ పద్ధతిని "దో-పాగ్" అనే శాస్త్రజ్ఞుడు కనిపెట్టినందున "దోపాగ్" పద్ధతి అని అంటారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ డాయిరెక్టరు శ్రీ మహ్మద్ ఖాసిం అలీ, జిల్లా వ్యవసాయ నిపుణులు కలసి ఈ నారుమడిని సందర్శించి వారి సంతృప్తిని వెలిబుచ్చారు. నల్లజర్ల బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎన్. వి. ఎస్. సూర్యనారాయణ రాజు వివరాలను తెలిపారు.

గుంటూరుకు మరొక ఆర్ట్స్ కాలేజి

శ్రీ జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి పేర ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

గుంటూరు, జులై 23— శ్రీ జాగర్లమూడి కుప్పుస్వామిచౌదరి కళాశాలకు 19వ తేదీన ఇక్కడ హిందుకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బుద్ధిరాజు రామచంద్రరావు ప్రారంభోత్సవం చేస్తూ, ఈ కళాశాలను సంస్కృతి, సంప్రదాయాలను మన్నిస్తూ లోకోత్తరమైనదిగా తీర్చిదిద్దవలెనని అభిభాషించారు. ధనికులు స్వచ్ఛందంగా ముందుకువచ్చి ఒక్కొక్క విధాగాన్ని నిర్మించతగునని ఆయన సూచించారు.

స్థానిక పోస్టుగ్రాడ్యుయేట్ సెంటరు ప్రిన్సిపాల్ డాక్టరు కొత్త సచ్చిదానంద మూర్తి సభకు అధ్యక్షత వహిస్తూ, ప్రస్తుత పాఠ్యప్రణాళిక కొత్త మార్పులను ప్రతిపలించడం లేదని, విద్యార్థులు స్వయంగా ఆలోచనామగ్నులు కావలెనని, నిరుద్యోగ సమస్యవల్ల విద్యార్థులు తమ భవిష్యత్తుపట్ల ఆందోళన చెందుతున్నారని అన్నారు.

కాలేజి కమిటీ ప్రెసిడెంటు, రాజ్యసభ సభ్యులు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి తొలుత స్వాగతం పలుకుతూ కళాశాల అభివృద్ధి పథకాలను వివరించారు.

సంస్థ కార్యదర్శి డాక్టరు కాసరనేని సదాశివరావు నివేదికను సమర్పించారు. సర్వశ్రీ ఎన్నె పూర్ణప్రజ్ఞాచార్యులు, జి. రాఘవ, తుమ్మల సీతారామమూర్తి చౌదరి కళాశాలకు తమ అశీస్సులు విచ్చారు.

జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి గుంటూరుజిల్లా బోర్డు అధ్యక్షులుగా వున్నపుడు జిల్లాలో విద్యావ్యాప్తికి పట్టిన అశేష కృషిని వక్తలు ప్రస్తుతించారు.

స్థానిక వాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ వారు రింగురోడ్డులో నెలకొల్పిన ఈ కళాశాల ప్రారంభోత్సవం డాక్టరు అమరేంద్ర ప్రార్థనతో ప్రారంభమైనది.

శ్రీయుతులు పడాల కోటయ్య నాయుడు, వి. వి. రామవరావు, బత్తోట రత్నకవి, జి. పూర్ణచంద్రరావు ప్రభృతులు కూడా ప్రసంగించిన పిదప శ్రీ వై. కె. ఎన్. ప్రకాశరావు కవులను, పండితులను సన్మానించారు.

శ్రీ గోగినేని కనకయ్య కృతజ్ఞతాభివందనలతో ప్రారంభోత్సవం సభ జయప్రదంగా ముగిసినది.



పెద్దాపురంలో హైదరాబాద్ మాజీ మేయర్ శ్రీ బి. కిషన్‌లాల్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ఖండసారీ వంచదార ఉత్పత్తిదారుల సర్వసభ్య సమావేశం జరిగిన సందర్భంలో తీసిన ఫొటో

"వారంలో ఏదో ఒకరోజు సెలవు"

విజయవాడ, జులై 23—మొన్న ఇక్కడ "ది ఫెడరేషన్ ఆఫ్ కమర్షియల్ అసోసియేషన్సు" కార్య నిర్వాహకవర్గం వైస్-ప్రెసిడెంటు శ్రీ డి. ఎస్. ఆర్. ఆంజనేయులు పంచులు అధ్యక్షతన సమావేశమైదుకాణాలు, సంస్థల చట్టంలోని మార్పులలో దుకాణాలను ప్రత్యేకంగా సోమవారం రోజున విధిగా మూసివేయడాన్ని అమలు జరపకుండా నిలుపుదల చేయవలెనని, వారంలో ఏదో ఒక రోజున దుకాణాలను ఐచ్ఛికంగా మూసివేయడానికి లేదా, అదివారం రోజున మాత్రమే విధిగా మూసివేయడానికి వీలుగా తగుమార్పును చేయవలసినదిగా ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించారు.

మధిరలో వైశ్య విద్యార్థి హాస్టల్ పాలకవర్గం ఎన్నిక

మధిర, జులై 23—పట్టణ ఆర్య వైశ్య విద్యార్థి హాస్టల్ నిర్వాహక సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి. ప్రెసిడెంట్ శ్రీ కురివెళ్ళి వెంకటేశ్వరరావు గుప్త గత సంవత్సరంలో సభ్యులు తమకు సహకరించి నందుకు కృతజ్ఞతలను తెలిపారు. నూతన కార్యవర్గానికి ఈ కిందివారిని ఎన్నుకొన్నారు:

ప్రెసిడెంటు: శ్రీ పుల్లఖండం వెంకటపురుషోత్తం గుప్త, వైస్-ప్రెసిడెంటు: శ్రీ కోన విశ్వనాథం గుప్త, కార్యదర్శి: శ్రీ వేముల రామలింగం, సహాయ కార్యదర్శులు: శ్రీ తూములూరి వెంకట నరసింహారావు, శ్రీ వేముల గురవయ్య గుప్త, కోశాధికారి, నిర్వాహకుడు; శ్రీ దేశభక్త మిర్యాల నారాయణగుప్త; మరి 11 మంది కార్యవర్గం సభ్యులు.

ఆకాశవాణి

గురువారం, జులై 25

విజయవాడ

357 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం-సుప్రభాతం. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లములో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి. 6.50 పొలం పనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతశిక్షణ, 7.30 రుద్రరాజు సుబ్బరాజు, 8.00ఆంగ్లంలోవార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రుద్రరాజు సుబ్బరాజు, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 బాలవిహార్, 6.30 చిత్రతరంగిణి-సిల్మ్‌సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటసీమలు, 7.45 రాగం, తానం, పల్లవి, 8.30 రేడియో న్యూస్ రీల్, 8.40 గానసుధ, 8.50 పార్లమెంటులో నేడు. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీ నుంచి రిలే. 9.30 అఖిల భారత నాటక కార్యక్రమం, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం-మంగళధ్వని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 7.00తెలుగులోవార్తలు,7.15సంగీతశిక్షణ, 7.30 లయ విన్యాసం, 7.45 వాద్యసంగీతం, 7.55 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 గాత్రం, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలోవార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు. 6.25 ముఖ్యప్రకటనలు - విరామ సంగీతం, 6.30 బాలవిహార్, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పురాణ కాలక్షేపం, 7.45 రాగం-తానం-పల్లవి 8.30 పరిచయపత్రం, 8.45విరామసంగీతం, 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీ నుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

238 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 శాస్త్రీయ సంగీత్. 2.10 ఉర్దూలోవార్తలు, 2.50సుగంధసంగీతం, సా॥ 7.30అఫ్కీ పసంద్, 8.00 ప్రసంగం,8.15 సుబద్ధ సంగీత్. 8.30 రేడియో న్యూస్‌రీల్, 9.00 చిత్రపటానే, 9.15 ఉర్దూలో వార్తలు, 9.30ఉర్దూలో కార్యక్రమం, 10.00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం-మంగళధ్వని, 6.30 నేటి కార్యక్రమ వివరణ వాతావరణ సూచన, 6.40 ఆంగ్లంలో వార్తలు, 7.00 వాద్యసంగీతం, 8.45 గీతమంజరి, 9.15 గాత్రం, 9.45 ప్రసంగం, 10.30 మధురగీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు, 12.00 చిత్రగానం, 1.00గాత్రం, 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, సా॥ 5.30 కార్మికుల కార్యక్రమం, 6.00 విరామసంగీతం. 6.15 కార్యక్రమ వివరణ, వాణిజ్య వార్తలు, ప్రత్యేక ప్రకటనలు, 6.30 రూపకం, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.00 గాత్రం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 11.00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.57 వందేమాతరం-మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి, 7.30 మద్రాసు ఎ వలె, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.30 మహిళా మండలి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 అంజలి, 7.30 చిత్రగానం, 8.00 మద్రాసు ఎ వలె, 8.30 రేడియో న్యూస్ రీల్, 8.45 విరామసంగీతం. 9.00 ఆంగ్లంలోవార్తలు, 9.15 ఢిల్లీ నుంచి రిలే. 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

మాచర్ల అడవులనుంచి పశుగ్రాసం సేకరణ

ప్రభుత్వానికి సమితి అధ్యక్షుని అభ్యర్థన

మాచర్ల, జులై 23—గుంటూరు జిల్లా మాచర్ల పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ జాలకంటి నాగిరెడ్డి నేడొక ప్రకటనలో ఈ కింది విధంగా తెలియజేశారు:

"మాచర్ల సమితి ప్రాంతం సగానికి పైగా అడవి. ఈ ప్రాంతపు ప్రజలు, పశువులు వారి జీవనోపాధికి ఈ అడవుల మీద ఆధారపడినారనే విషయం అందరికి తెలుసు.

ప్రజలు ఒకప్రక్క వర్షాభావం చేత పంటలు లేక తిండి గింజలు కరువై భవిష్యత్తును గురించి భయాందోళనలు చెందుతూ, మరొక ప్రక్క మేతలేక చిక్కి శల్యావశిష్టమైన నోరులేని తమ పశువుల దైన్యస్థితిని చూచి కంటతడి పెడుతున్నారు.

పూర్తిగా అడవి ప్రాంతపు శ్రీగిరిపాడు, వెల్దుర్తి, గంగలకుంట, గొట్టిపాళ్ళ, కండ్లకుంట, ముటుకూరు, కోనగుట్ల, కాకిరాల, ఉప్పలపాడు మొదలయిన గ్రామాల రైతులు తెల్లవారుఝామున నాలుగు గంటలకు అడవికి వెళ్ళి తిండి తిప్పలు లేక సాయంత్రం నాలుగు గంటలకు వచ్చి, పశువులకు "యేపాకు" వేసినగాని వారు తిండితినరు.

ఆ విధంగా అష్టకష్టాలకులోనై తాము తిన్న తినకపోయినా నోరు లేని పశువులకు ఇంత గ్రాసం తెస్తూవుంటే, వారిని అక్కడి పారెస్టు శాఖ వాచర్లు, గార్డులు పట్టుకొని కేసులు పెడితామని అనేక ఇబ్బందులను కలుగచేస్తున్నట్టు తెలుస్తున్నది.

ప్రభుత్వం, జిల్లా అధికారులు రక్షణమే కలుగచేసికొని,అడవులలోదొరికే "యేపాకు", "జావాకు", "యిరికె ఆకు" మొదలయిన పశుగ్రాసాలను రైతులు స్వేచ్ఛగా తెచ్చుకొనే అవకాశాన్ని కలుగజేస్తూ అటవీ శాఖ వారికి ఉత్తర్వులు జారీచేసి, తద్వారా ఈ ప్రాంతపు ప్రజలను, పశువులను కరవు కాటకాలనుంచి రక్షించి ఆదుకొనవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు."

ప్రత్తిపాడు సమితికి కార్యాలయ భవనాలు

గుంటూరు, జులై 23— ప్రత్తిపాడు పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం మొన్న జరిగినది. యామర్రు పంచాయతీకి మంచినీటి సరఫరా పథకాన్ని పూర్తి గ్రాంటుతో మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ తీర్మానించారు.

ప్రత్తిపాడులో శ్రీ శ్రీనివాసుల వెంకటాచారి ఉచితంగాఇచ్చిన2-75ఎకరాభూమిలో సమితి భవనాలను నిర్మించడానికి తీర్మానించారు.

సమావేశానికి సమితి ప్రెసిడెంటు శ్రీ వి. సూర్యనారాయణ అధ్యక్షతవహించారు.

ప్రత్తిపాడు సమితి నెలవారీ సమావేశం ఇటీవల జరిగినప్పుడు గుంటూరు ఆర్.డి.ఒ శ్రీ టి.సి. పాండురంగం హాజరయి జరిగిన అభివృద్ధిని సమీక్షించారు. కరీఫ్‌పథకం, నాగార్జునసాగర్ ఆయకట్టుకింద జరిగినపనిని సమీక్షించారు.

సమితిలోని తుర్లపాడు, కొప్పుర్రుగ్రామాలను కలుపుతూ నక్కవాగుపై నిర్మిస్తున్న వంతెన సగం వరకు పూర్తయినది. ఇంత వరకు దీనిఖర్చును గ్రామస్తులు భరించారు. సుమారు రు 20 వేల పని పూర్తయినది. మిగిలిన పనిని పూర్తి చేయడానికి ప్రభుత్వంవారిని సహాయం అడగడానికి నిర్ణయించారు.

గుంటూరు జిల్లా శిక్షణ కేంద్రం

గుంటూరు, జులై 23— దేశానికి సుశిక్షితులైన, నిపుణత గల పనివారి అవసరం ఎంతయినా ఉన్నదని, వారి శిక్షణకు శిక్షణా కేంద్రాలను స్థాపించవలెనని గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం ఇటీవల గుంటూరులో జరిగిన జిల్లా స్థాయి శిక్షణా కేంద్రంలో వీడ్కోలు సమావేశానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు.

అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు శ్రీ రవి వీడ్కోలు సందేశమిచ్చారు. అసిస్టెంటు డైరెక్టరు శ్రీ రామన్ అతిథులకు స్వాగతంచెప్పారు. లెదర్‌గూడ్స్ ఇన్‌స్ట్రక్టరు శ్రీ ఎస్. దేవరాజన్ వందన సమర్పణంచేశారు.

అమృతలూరు సమితిలో అవసరాలు

అభివృద్ధి మండలికి సూచనలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, జులై 23— గుంటూరుజిల్లా కలెక్టరు, జిల్లా అభివృద్ధి మండలి అధ్యక్షులు శ్రీ ఎం. వెంకటరత్నం జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేదూరి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జి. వి. రెడ్డయ్య, తదితర శాఖలకు చెందిన జిల్లా అధికారులతో తెనాలి తాలూకా అమృతలూరు పంచాయతీ సమితికి చెందిన పెదపూడి, అమృతలూరు, గోవాడ, ఇంటూరు, మోపర్రు, అలపాడు గ్రామాలను మొన్న సందర్శించి, 1968-69 ఖరీఫ్ పథకంకింద నాట్లువేసిన వివిధ రకాలైన వరి క్షేత్రాలను ప్రత్యేకంగా ఎక్కువ రాబడి విచ్చే "ఐఆర్. 5, ఐ. ఆర్, 8," "ఐ.ఆర్. 6-8" రకాలను తణిఖీచేశారు.

పెదపూడిలో మురుగు పారుదల సౌకర్యాలను మెరుగువరచవలెనని, కొత్తమురుగు కాలువను త్రవ్వించి, దానివి రేవర్ల మెయిన్ మురుగుకాల్వలకు కలపవలెనని రైతులు విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వంవారు తలపెట్టిన మురుగు నీటిసెప్పు ఏ గ్రామంలో వసూలుచేసినది ఆ గ్రామంలోని మురుగుపారుదల సౌకర్యాలకే వినియోగించవలెనని ఇక్కడ సూచించారు.

అమృతలూరులో జరిగిన సమావేశంలో విద్యుచ్ఛక్తి సౌకర్యాలు ఇంకా వృద్ధిచేయవలెనని రైతుపెద్దలు కోరారు.

గోవాడలో ప్రస్తుతం వున్న కాపురు మురుగు కాల్వను లోతుచేయవలెనని, ఎక్కువ వెడల్పు చేయవలెనని, ఇంటూరు రోడ్డు ప్రక్కనగల మురుగు తూమును పెద్దదిగా చేయవలెనని, అలాచేస్తే సుమారు రెండు వేల ఎకరాలను మురుగు ముంపు నుంచి తప్పించవచ్చునని, దానివలన ఆరు వందల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికోత్పత్తిని సాధించవచ్చునని, దీనివలన గోవాడ, దులవర్రు, ఇంటూరు గ్రామాల రైతులకు ఉపయోగం కలుగుతుందని రైతులు వివరించారు.

బోడపాడులోని రైతులు ప్రస్తుతం వున్న బోడపాడు కాలవలో నీరు చాలినంగా ప్రవహించడంలేదని, విజాంవట్నంమెయిన్ కెనాల్‌నుంచి బోడపాడు కాలువకు తూముల ద్వారా వారి సొంత ఖర్చుపై నీటి మార్గాన్ని ఏర్పాటుచేయడానికి అనుమతి ఇవ్వవలెనని కలెక్టరును కోరారు. ఈ పథకాన్ని త్వరలో పరిశీలించగలమని కలెక్టరు వాగ్దానం చేశారు.

వారు ఆలపాడు కాల్వను తణిఖీచేసి, అక్కడ బాగా నీటి పారుదల కావడంలేదని తెలుసుకొని, ఈ సమస్యను పరిశీలించవలసినదిగా ఎగ్జిక్యుటివ్ ఇంజనీరుకు చెప్పారు.

అమృతలూరు సమితి ప్రెసిడెంటు శ్రీ బొన్నకూటి ఆదినారాయణ, శాసన సభ్యులు శ్రీ వై. వెంకటరావు, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ డి. నాగేశ్వరరావు తదితర విస్తరణాధికారులు కూడా కలెక్టరు బృందంవెంట వున్నారు.

లక్కవరంలో కృత్రిమ పశు సంపర్క కేంద్రం

రాజోలు, జులై 23 —లక్కవరంలో కృత్రిమ పశు సంపర్క కేంద్రానికి శ్రీ మంగిన సత్యనారాయణమూర్తి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

పశువుల అనుపత్రికి అనుబంధంగా కేంద్రం పనిచేయగలదు.

లక్కవరం, ఇరుసుమండ, విశ్వేశ్వరాయపురం, బట్టేలంక గ్రామాలు ఈ కేంద్రాన్ని నెలకొల్పుకొన్నాయి.

తూర్పు గోదావరి జిల్లా పశు వైద్యశాఖాధికారి శ్రీ ఎస్. మధుసూదనరావు సభకు అధ్యక్షతవహించారు. రాజోలు సమితి అధ్యక్షులు శ్రీ మంగిన వేణుగోపాలం సీతంపేట సమితులలోని జనసందడి సభను ప్రారంభించారు. బి.డి.ఓ శ్రీ జి. బాలకృష్ణ కృతజ్ఞతాభివందన అర్పించారు.

కల్తీ నిరోధక చట్టం సడలింపుకు యత్నం

గుంటూరు హోటళ్ళవారికి శ్రీ చేబ్రోలు హనుమయ్య హామీ

గుంటూరు, జులై 23— పట్టణ హోటలు ప్రొప్రయిటర్సు అసోసియేషన్‌వారు మొన్న పురపాలక సంఘానికి తిరిగి ఎన్నికైన కౌన్సిలర్లకు, చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్యకు "సెంట్రల్ కేఫ్" హోటల్‌లో విందు, సన్మానం చేశారు.

సభకు జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ మేదూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. హోటల్సు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ దొడ్డి సుబ్బారావు స్వాగతం పలికి సన్మాన పత్రాన్ని సమర్పించారు.

శ్రీ హనుమయ్య సన్మానానికి కృతజ్ఞతలను తెలియచేస్తూ, కల్తీ నిరోధక చట్టం అమలులో కొంత సడలింపు విధానం అవలంబించేటట్టు, చిన్నవ్యాపారులకు ఇబ్బంది ఏమిలేని విధంగా చట్టం సవరించేటట్టు ప్రయత్నిస్తామని వాగ్దానం చేశారు.

"హోటల్ అలంకార్" యజమాని శ్రీ బి. సీతారామయ్య వందనసమర్పణంతో సభ ముగిసినది.

తూర్పు గోదావరిజిల్లా మాజీసైనికులసంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

కాకినాడ, జులై 23—తూర్పుగోదావరిజిల్లా మాజీ సైనిక సంఘం పంచమ వార్షిక మహాసభ ఇక్కడి సూర్యకళా మందిరంలో ఇటీవల జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ రామకోటయ్య జండా ప్రతిష్టాపనతో ప్రారంభమయినది. సభ జిల్లా కలెక్టరు శ్రీ ఏ. ఎస్. కృష్ణన్ అధ్యక్షతన జరిగినది. సంఘం అధ్యక్షులు డాక్టరు తోలేటి కనకరాజా స్వాగతం పలికారు.

పలువురు వక్తలు మాజీ సైనికుల బాధలు, ప్రభుత్వం విధానాలు విపులీకరిస్తూ ప్రసంగించారు. పిదప అహ్వాన సంఘం అధ్యక్షులు సుబేదార్ ఏ. నరసింహం వందన సమర్పణతో సభ ముగిసినది.

ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. : మేజర్ తోలేటి కనకరాజు అధ్యక్షులు, కెప్టెన్ ఐ. ఆర్. రావు. మేజర్ పి.డి. కామ్‌సన్. సుబేదార్ ఎల్. వి. కేశవరావు ఉపాధ్యక్షులు. శ్రీ కె. కాంతరాజు ప్రధాన కార్యదర్శి. శ్రీ యు. సూర్యరావు సహాయ కార్యదర్శి. శ్రీ ఎం. వెంకటేశ్వరావు కోశాధికారి. మరి 12 మంది ప్రాంతీయ కార్యదర్శులు. 35 మంది జిల్లా కార్యవర్గం సభ్యులు.

సమావేశానికి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి సుమారు రెండు వేల మందికి పైగా మాజీ సైనికులు హాజరయారు.

గుంటూరు, పశ్చిమ గోదావరి, విశాఖ జిల్లాల నుంచికూడా మాజీ సైనిక వ్రతినిధులు హాజరయి వారి సమస్యలను తెలిపారు.

కాళహస్తిలో సంగీత, నృత్య, ఏకపాత్రాభినయం పోటీలు

కాళహస్తి, జులై 23 — పట్టణంలో శ్రీ నటరాజ నాట్య మండలి వారి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా వచ్చే ఆక్టోబరు ఒకటి, రెండు, మూడవ తేదీలలో ఏకపాత్రాభినయం, లలిత సంగీతం, నృత్య పోటీలను నిర్వహించడానికి తీర్మానించారు.

ప్రవేశ దరఖాస్తులు చివరి తేదీ సెప్టెంబరు పన్నెండు.

పోటీలలో మద్రాసు, ఆంధ్రప్రదేశ్‌లోని కళాకారులు పాల్గొన వచ్చు. వివరాలను, "సెక్రటరీ, శ్రీ నటరాజ నాట్య మండలి, కాళహస్తి" చిరునామానుంచి పొందవచ్చు.

పల్లెలు-పట్టణాలు

గుడివాడ : స్థానిక శ్రీ రాజ్యం థియేటర్స్ సంస్థవారు మొన్న రత్నా ప్రెస్ ప్రొప్రయిటర్ శ్రీ పువ్వుల సుబ్బారావు అధ్యక్షతన "విప్లవ శంఖం" (అల్లూరి సీతారామరాజు చరిత్ర) అనే కొత్త నాటకానికి ప్రారంభోత్సవం జరిపారు. సభకు శ్రీయుతులు తుమ్మలపల్లి సాంబశివరావు, వి. ఆర్. కృష్ణప్రసాద్. రాఘవరావు, లీలాప్రసాద్, సూర్యారావు, విఠల్, శ్రీమతులు సీతాకుమారి, కనకం తదితరులు హాజరయారు, వచ్చే నెల 15వ తేదీన గుడివాడ శ్రీ వెంకటేశ్వర కళామందిరంలో ఈ నాటకాన్ని ప్రదర్శించడానికి నిశ్చయించారు.

అంబాజీపేట : స్థానిక కొబ్బరి, కొబ్బరి నూనె వర్తకసంఘంవారు, కొబ్బరికాయల ఎగుమతి సంఘంవారు ఇటీవల సి.టి.ఒ.గా పనిచేసి బదిలీఅయిన శ్రీ ఆర్. శ్రీనివాసన్‌కు వీడ్కోలు, ఆయన స్థానంలోవచ్చిన శ్రీ జి. శ్రీరంగమూర్తికి స్వాగతంచెప్పుతూ సన్మాన సభలు జరిపారు. శ్రీయుతులు దారపురెడ్డి గోపాలకృష్ణమూర్తి, కూచి సాంబశివరావు, ఎర్రాప్రగడ సూర్యప్రకాశరావు, పేరి కామేశ్వరరావు, వెదుళ్ళపల్లి సూర్యనారాయణ స్వాగతం చెప్పారు.

సాలూరు : నాన్ గజిటెడ్ ఆఫీసర్సు క్లబ్బు వార్షికోత్సవం ఇటీవల డాక్టరు తంగరాజు అధ్యక్షతన జరిగినది. సుప్రసిద్ధ హాస్య అనుకరణ ప్రదర్శకుడు శ్రీ వేణు మాధవ్ ప్రదర్శన ఈ సందర్భంలో జరిగినది,

శ్రీకాకుళం : జిల్లాలోని రాజాం, గార, రణస్థలం, పాలకొండ, చీపురుపల్లి, సాలూరు, కోటబొమ్మాళి, సారవకోట, సోంపేట సమితులలోని జనసందడి శాఖాధికారులు 49 రేడియో పోరాలను స్థాపించారు.

కోటబొమ్మాళి : పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశంలో చిన్నబమ్మిడి పంచాయతీ అధ్యక్షులు శ్రీ గొరినాయుడు సమితి సభ్యులుగా ప

వరదల బీభత్సం:

పశ్చిమ బెంగాల్‌లో 11 జిల్లాలకు నష్టం

22 లక్షల ఎకరాలలో పంట నీటి పాలైనట్టు అధికారుల వివరణ

కలకత్తా, జులై 23—

పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల సంభవించిన వరదలకు రాష్ట్రంలో పదకొండు జిల్లాలలోని 3,590 చదరపుమైళ్ళ విస్తీర్ణంలో నివసించే దాదాపు 39 లక్షల ప్రజలు గురి అయినట్టు తాజా అధికార సమాచారం ద్వారా తెలుస్తున్నది.

12 మంది మృతిచెందగా, 2100కు పైగా పశువులు ప్రాణాలు కోల్పోయాయి.

22,11,200 ఎకరాలకు పైగా భూమిలో పంటలు ధ్వంసమైనవి. ఎన్ని రూపాయల విలువగల పంటలు నష్టమైంది అంచనా వేయడం అప్పుడే కష్టం.

42 వేలకు పైగా ఇండ్లుకూలిపోయాయి.

అస్సాంలో బ్రహ్మపుత్ర పరవళ్ళు

షిల్లాంగ్, జులై 23— ఉప్పెత్తున పొంగి పరవళ్ళు తొక్కుతున్న బ్రహ్మపుత్ర ఉపనది సుబన్సిరి ఎగువ అస్సాంలో గోగాముఖ్‌వద్ద అయిదు వందల అడుగుల పొడవున కిరకట్టుట గండ్లుపడగా 25 చదరపు మైళ్ళ ప్రాంతాన్ని ముంచివైచినట్టు నిన్న ఇక్కడకు చేరిన అధికార సమాచారంద్వారా తెలుస్తున్నది.

ఈ వరదలవల్ల వెన్నుమీదవున్న పంట పొలాలకు కూడా విపరీతమైన నష్టం సంభవించింది.

మిరి కొండతెగవారు వందలాదిమంది నిర్వాసితులయ్యారు. అధికారులు రాత్రి ఐదళ్లు జాగ్రత్తవహ్యాలు, సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.

గోగామఖ్ నుంచి పిలచూరా వెళ్ళే పి. డబ్ల్యు. డి. రోడ్డు పెద్దచోట్ల నీట మునిగింది.

ఇది ఇలా వుండగా. బ్రహ్మపుత్ర. దాని ఉపనదులు ఎగువ అస్సాంలో ఉప్పెత్తున పొంగుతున్నవి.

కాగా, తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని కచార్ జిల్లాలోగల బారక్, కుషియార్ నంద్. కటఖాల్ నదులు తగ్గుముఖం పట్టాయి.

గోల్పారా జిల్లాలో వరద పరిస్థితి మొత్తం మీద క్రమంగా మెరుగవుతున్నది.

అస్సాం ప్రభుత్వం 73 వేల రూపాయలు విత్తనాల ఋణ రూపంలో, 19 వేలు ధన సహాయం రూపంలోను, పునరావాస కార్యక్రమాలకు పది వేలు మంజూరు చేసింది.

యమునా నదికి వరదలు

న్యూఢిల్లీ, జులై 23— గత రెండు రోజులుగా యమునానది వరదలకు గురి అయిన ఏడు గ్రామాల నుంచి దాదాపు 1500 మంది ప్రజలను ఖాళీ చేయించారు.

ప్రమాద సూచిని దాటి ప్రవహిస్తున్న యమునానది, కేంద్రపాలిత ప్రాంతాలలో మరికొన్ని గ్రామాలను ముంచివేయగలదని ఆందోళన చెందుతున్నారు. సురక్షిత ప్రాంతాలకు తరలి పోవడానికి సిద్ధంగా వుండాలని గ్రామీణులను హెచ్చరించడం కూడా జరిగింది.

గతరాత్రి ప్రమాద సూచిపై యమున జులాలు, 8 అడుగులు ప్రవహిస్తున్నది, నేడు మరింత పెరగవచ్చునని అధికారులు భావిస్తున్నారు.

ఎగువ ప్రాంతాలలో వర్షాలు పడుతున్నవి.

ఈ వరదలవల్ల ఖరీఫ్ పంటలకు విశేషంగా నష్టం జరగవచ్చునని భావిస్తున్నారు.

భారత దేశానికి తనరాకకు, ప్రీవీపర్సుల సమస్యకు సంబంధంలేదని స్పెయిన్‌లోని భారత రాయబారి మహారాజాగూన్‌సింగ్ ఢిల్లీలో ఆదివారంనాడు తెలియజేశారు.

"ప్రస్తుతం రాజీనామా చేయాలని లేదు"

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటన

భోపాల్, జులై 23— "ప్రస్తుతం రాజీనామా" చేయాలని తాను తలంచడంలేదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవింద్ నారాయణ్ సింగ్ మొన్న ఇక్కడ పునరుద్ఘాటించారు. ఇక్కడకు సమీపంలోని విశ్రాంతి భవనంలో ఆయన వారం రోజులుపాటు ఉండి నిన్ననే తిరిగి వచ్చారు.

"కాని, భవిష్యత్తును గురించి ఎవరు ఏమీ చెప్పలేరు. ఒకరు ఎల్లకాలం ముఖ్యమంత్రి పదవి పట్టుకొని ఉండలేరు." అని కూడా ఆయన అన్నారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన పై విషయం చెప్పారు.

శ్రీ నిజలింగప్ప జపాన్ పయనం

సుహృద్భావ పర్యటనకై

న్యూఢిల్లీ, జులై 23— కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప జపాన్‌లోను, పరికొన్ని అగ్నేయాసియా దేశాలలోను సుహృద్భావ పర్యటన జరపడానికి నిన్న ఉదయం ఇక్కడి నుంచి జపాన్ బయలు దేరి వెళ్ళారు.

విమానాశ్రయంవద్ద ఆయనకు వీడ్కోలు ఇచ్చిన మంత్రులు. ప్రముఖ కాంగ్రెసు నాయకులలో శ్రీ ఎస్. కె. పాటిల్, మైసూరు ముఖ్యమంత్రి, విదేశ వ్యవహారాల శాఖ స్టేట్‌మంత్రి శ్రీ బి. ఆర్. భగత్‌లు వున్నారు.

అమెరికా సాంస్కృతిక కేంద్రం వ్యాన్ దగ్ధం

త్రివేంద్రంలో అల్లరిమూక చర్య

త్రివేంద్రం, జులై 23— నిన్న తెల్లవారుజామున 2.30 గంటల తర్వాత కొద్దిసేపటికి త్రివేంద్రంలోని అమెరికన్ సాంస్కృతికకేంద్రంగల భవనప్రాంగణంలోనికి 25 మంది గల ఒకముఠా ప్రవేశించి అక్కడవున్నఒక మోటారువ్యాన్‌పై పెట్రోల్‌పోసి దానిని తగులబెట్టారు.

ఈ అల్లరిమూక దహన కాండకు పూనుకొనడానికిముందు అక్కడవున్న చాకిదారును బెదిరించి, తరిమివేశారు.

అ ఆవరణలోనే నిలిచివున్న మరొక వాన్ అద్దాలు కూడా ఈ అల్లరిమూక పగులగొట్టారు.

పోలీసులు కేసు రిజిస్టర్‌చేసి. దర్యాప్తు జరుపుతున్నారు.

"వియత్నాం దినోత్సవం" సందర్భంగా నేటి మధ్యాహ్నం మార్క్సిస్టు నాయకత్వాన గల విద్యార్థి ఫెడరేషన్‌వారు అమెరికన్ సాంస్కృతిక కేంద్రం ఎదుట ప్రదర్శనలు జరిపారు.

"ప్రజాస్వామ్య వ్యవస్థ ఉత్తమ ప్రభుత్వం కాదు"

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 23—

ప్రజాస్వామ్యం ఉత్తమ ప్రభుత్వ వ్యవస్థఅనే వాదంతో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఏకీభవించలేదు. అయితే అది మనకు తెలిసినవాటిలో ఉత్తమమైనది మాత్రమేనని ఆయన అన్నారు

జూబ్లీ హాలులో నిన్న సాయంత్రం "జాతీయ ఎన్నికలు: అమెరికా" ప్రదర్శనకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తూ, వ్యక్తి తనకు నచ్చిన పద్ధతిలో స్వీయాభివృద్ధి సాధనకు ప్రజాస్వామ్యం స్వేచ్ఛను ప్రసాదిస్తుందని అన్నారు.

ఇది మంచిదేనని ఆయన అన్నారు.

మరొక కోణం నుంచి చూసినట్టయితే రాజ్యాధినేత ఎవరు అనేది పరిగణనలోకి తీసుకొనవలసివస్తుంది.

అధ్యాత్మిక, భౌతిక అభివృద్ధి అవసరం గురించి ముఖ్యమంత్రి వివరిస్తూ, ఈ సమస్య ప్రపంచ ప్రజలందరికీ సంబంధించినదని. ముఖ్యంగా అమెరికా ఈ విషయంలో దోహదంచేయాలని అన్నారు. సమాజం ఎటు పయనిస్తున్నదనే విషయం పరిశీలనతోచూసే అవకాశం, అవసరమైన తీరుదాటు, ప్రశాంత చిత్తం అమెరికన్‌లకు వున్నదని ఆయన అన్నారు.

ప్రపంచంతో సంఘర్షణలను నివారించాలని ఆకాంక్షిస్తున్నామని, యువకులు ఆధ్యాత్మికంగాను, భౌతికంగాను అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు.

అమెరికాలోని రెండు పార్టీల ప్రజాస్వామ్య పద్ధతిని ఆయన ప్రశంసించారు.

అమెరికా సహాయం ఆ సంవత్సరానికి ఆ సంవత్సరం తగ్గిపోతున్నప్పటికి అమెరికా ఇస్తున్న తోడ్పాటుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

సహాయం ఒక్కటే ముఖ్యం కాదని, అవసరమైనప్పుడు స్నేహపూర్వకంగా సహకరించడం అత్యంత ముఖ్యమని అన్నారు.

అమెరికన్ సాంస్కృతిక కేంద్రం డైరెక్టర్ డేవిడ్ గ్రే స్వాగతం చెప్పారు.

అమెరికన్ సమాచార కేంద్రం(మద్రాసు) ప్రజాసంబంధాల శాఖాలిక అధికారి ఎడ్డీ దేర్‌ఫీల్డు అధ్యక్షత వహించారు.

ప్రదర్శనను స్థానిక అమెరికన్ సమాచారశాఖ, జనసంబంధాలశాఖ సంయుక్తంగా ఏర్పాటుచేశారు. జనసంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ రెడ్డి వందనసమర్పణ చేశారు.

కేరళలో బియ్యం ధర పెంపుదల

కేంద్రం ఒత్తిడే కారణమని శ్రీ గోపాలన్ ఆరోపణ

మద్రాసు, జులై 23 — ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ పెట్టిన ఒత్తిడి మూలంగానే కేరళ ప్రభుత్వం ఆహార ధాన్యాలపై సబ్సిడీని రద్దు చేసి, ధరలు పెంచ వలసిన స్థితి ఏర్పడిందని మార్క్సిస్టు పార్లమెంటు ఎక్ష నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ మొన్న ఇక్కడ ఆరోపించారు.

సబ్సిడీ రద్దు చేయక పోయినట్టయితే రాష్ట్రం దివాళా ఎత్తుతుందని, అందుమూలంగా ప్రజలు ఇబ్బందులపాలౌతారని శ్రీ దేశాయ్ కేరళ ముఖ్యమంత్రికి "పదునగా ఉత్తరాలు" వ్రాశారని ఆయన పి.టి.ఐ విలేకరితో మాట్లాడుతూ చెప్పారు.

ఆరు నెలలపాటు కేరళ ప్రభుత్వం ఆ పద్ధతిని తట్టుకొని నిలబడిందని. కాని ఆర్థిక పరిస్థితి తీవ్ర రూపం ధరించడంతో రేషన్ బియ్యం అదు బొన్సులపు పెంచడంతో ఇది మరింత క్షీణించింది. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రద్దుచేయక తప్పింది కాదని ఆయన చెప్పారు.

కాంగ్రెసేతర ప్రభుత్వంపై ప్రచారానికి దేనినైనా ఉపయోగించే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకంగానుకనే బియ్యం ధరలు పెంచిందని ప్రచారం చేస్తున్నదని, వాస్తవానికి వారు కేంద్రప్రభుత్వం చర్యకు నిరసన తెలియజేస్తున్నారని ఆయన అన్నారు.

ఢిల్లీలో ఒక విధానం, అందుకు విరుద్ధమైన విధానం కేరళలోను కాంగ్రెస్ హైకమాండ్ అనుసరిస్తున్నందుకు ఆయన విమర్శించారు.

బొంబాయిలో దౌర్జన్య చర్యలకు దిగిన ప్రదర్శకులపై లాఠీఛార్జి

—17 మంది అరెస్టు

బొంబాయి, జులై 23—

సెంట్రల్ బొంబాయిలోని జిర్గాంవద్ద నిన్న సాయంత్రం రాళ్ళు విసరుతూ, దౌర్జన్య చర్యలకు తలపడిన ఒక గుంపుపై పోలీసులు లాఠీచార్జి జరిపి, 17 మందిని అరెస్టు చేశారు. 500 మంది గల ఈ అల్లరిమూకలో అధికసంఖ్యాకులు శివసేన వలంటీర్లు.

ఒక అరటిపండ్ల దుకాణాన్ని, ఒకకొబ్బరి కాయల కొట్టును దోచుకొన్న ఈ గుంపును అదుపులో వుంచడానికి పోలీసులు జోక్యం చేసుకొనగా, ఇద్దరు అధికారులతోసహా అయిదుగురు పోలీసుసిబ్బందికూడా గాయపడ్డారు.

పాకిస్తాన్‌కు రవ్వన్‌ఆయుధాల సప్లయికి నిరసనగా, అంతకుముందు సోవియట్‌సాహిత్యాన్ని దగ్ధంచేసిన మూకలో ఈ గుంపు ఒకభాగం. స్వతంత్రపార్టీ వలంటీర్లతో కలసి, శివసేన వలంటీర్లు ఈ చర్యకు పాల్గొన్నట్టు పోలీసులు తెలియజేశారు.

ప్లోరా ఫౌంటెన్‌వద్ద సోవియెట్ సాహిత్యాన్ని దగ్ధంచేసిన నిరసన చర్యలో దాదాపు 800 మంది పాల్గొన్నట్టు పోలీసులు తెలియజేశారు.

ఈ సాహిత్యాన్ని దగ్ధంచేసే చర్య ముగిసిన తర్వాత దాదాపు 500 మంది మునిసిపల్ కార్పొరేషన్ భవనంవద్ద పోగై జిర్గాం ప్రాంతానికి ఊరేగింపుగా వెళ్ళారు.

నినాదాలిచ్చుకొంటూసాగిన ప్రదర్శకులు దారిలో వండ్లబండిని, కొబ్బరికాయల కొట్టును కొల్లగొట్టారు.

పోలీసులు జోక్యం చేసుకొని ఒకరిని అరెస్టుచేశారు. అయితే ప్రదర్శకులు ఎదురుతిరిగి, అరెస్టుచేసిన వ్యక్తిని వదిలించడానికి ప్రయత్నించారు.

పోలీసులతో జరిగిన ఈ ఘర్షణలో అయిదుగురు పోలీసులకు రాళ్ల దెబ్బలు తగలగా, 17 మందిఅల్లరి మూకను కస్టడీలోకి తీసుకోవడం జరిగింది.

హర్యానా డిప్యూటీ స్పీకర్

చండీఘర్, జులై 23— హర్యానా విధాన సభ డిప్యూటీ స్పీకర్‌గా శ్రీమతి లేక్వతిజైన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఆమె పేరును ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ ప్రతిపాదించారు.

కోయంబత్తూరు హోటల్స్, రెస్టారెంట్స్ జులై 22 వ తేదీ నుంచి ఇడ్లీ, బజ్జివంటి పదార్థాల ధరలను తగ్గించాయి.

క్రీడాభిరామం

హైదరాబాద్ లీగ్ క్రికెట్ పోటీలు

అన్ని మ్యాచ్‌లలోను బౌలర్స్ ప్రతిభ

హైదరాబాద్, జులై 23— మొన్న ఇక్కడ జరిగిన "బి" డివిజన్ క్రికెట్టు లీగ్ పోటీలలో, క్రితం రాత్రి కురిసిన వర్షం కారణంగా బౌలర్స్, తమకు వికెట్స్ అనుకూలంగా వుండడంవల్ల అసమాన ప్రతిభ ప్రదర్శించారు.

మొన్నటి ఈ పోటీలలో ఉస్మానియా మెడికల్ కాలేజి, ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్, ఇండియన్ ఎయిర్‌లైన్స్, విక్టరీ ప్లేగ్రౌండ్ "2 ఎ" జట్లు ఘన విజయం సాధించాయి.

సెక్రటేరియట్ జట్టులో ఆడిన జయరాం (మాజీ రంజీ ట్రోఫీ ఆటగాడు) ఏడు వికెట్లు తీసుకొనగా. మెడికల్ కాలేజీ జట్టులోని సుమంత్ ఆరు వికెట్లు పడగొట్టాడు.

ఏడు వికెట్లు కూల్చిన షపాకత్ కారణంగా నిజాం కాలేజి "బి" గెలుపొందింది. ఎల్. ఐ. సి. జట్టులోని కెల్లార్ ఏడు వికెట్లు తీసుకొన్నాడు.

ఐ. ఎ. సి. జట్టులోని మురళీధర్ రెండు ఇన్నింగ్స్‌లోను పది వికెట్లు కూల్చారు. విక్టరీ ప్లేగ్రౌండ్ "ఎ" ఇన్నింగ్స్ తేడాతో గెలుపొందడానికి ఆల్ రౌండర్ నరసింహం కారణం. నరసింహం 70 పరుగులు (నాట్ అవుట్) సాధించడమేగాక, మొదటి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు, రెండవ ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు పడగొట్టాడు.

డేవిస్‌కప్ పోటీలు

పశ్చిమ జర్మనీ స్పెయిన్‌ల గెలుపు

డ్యూసెల్‌డోర్ఫ్, జులై 23— డేవిస్ కప్ టెన్నిస్ ఇంటర్‌జోన్ పోటీలో స్పెయిన్, పశ్చిమ జర్మనీ ఫైనల్‌కు చేరి. యూరప్‌లో టెన్నిస్‌లో ప్రతిభావంతమైనదేశాలుగా నిరూపించుకొన్నవి.

బార్సిలోనాలో జరిగిన యూరపియన్ జోన్ "ఎ" ఫైనల్‌లో స్పెయిన్ 3.2 తేడాతో ఇటలీపై గెలుపొందింది. స్పెయిన్ వచ్చే నెలలో క్లీవ్‌లాండ్‌లో అమెరికాతో ఆడుతుంది.

"బి" ఫైనల్‌లో పశ్చిమ జర్మనీ అదే స్కోరుతో దక్షిణాఫ్రికాపై గెలుపొందింది. వచ్చే రౌండ్‌లో వీరు ఇండియాతోగాని, జపాన్‌తోగాని ఆడవలసి వున్నది.

సెప్టెంబర్‌లో టోకియోలో జపాన్‌తో ఇండియా పోటీ

న్యూఢిల్లీ, జులై 23— టోకియోలో సెప్టెంబర్ 21, 22, 23 తేదీలలో జపాన్‌తో తూర్పు మండల డేవిస్ కప్ ఫైనల్ పోటీలో పాల్గొనడానికి ఇండియా అంగీకరించింది.

ఈ మేరకు ఆల్ ఇండియా లాన్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఖన్నా జపాన్ కార్యదర్శికి కేబుల్ పంపుతున్నారు.

ఇంటర్ జోన్ సెమీఫైనల్ పోటీల దృష్ట్యా జపాన్ కోరిన తేదీలలోనే ఆడడానికి ఇండియా అంగీకరించినట్టు శ్రీ ఖన్నా చెప్పారు.

ఇదివరలో జరిగిన పోటీ లన్నింటిలో ఇండియా జపాన్‌ను ఓడించింది. ఈసారి కూడా గెలుపొందగలనన్న పూర్తి విశ్వాసంతో ఇండియా ఎదురుచూస్తున్నది.

విమ్బుల్ టోనర్ సెమీ ఫైనల్‌లో పశ్చిమ జర్మనీతో ఆడవలసి వున్నది.

హెర్క్యులిస్ ఒక్క సైకిలేకాదు జీవితకాలపు నేస్తము

దిట్టంగా వుండి అతి మృదువుగా తొక్కగల హెర్క్యులిస్ మీకు జీవితాంతం మన్నేటట్టు తయారుచేయబడింది. విశిష్టతలో అత్యధిక నిర్ణయాలకు అనుగుణ్యంగా తయారుచేయబడి సరసమైన దరలో బైసికిళ్ల బేరంలో ఆదర్శవంతంగా వుంటుంది.

The Hercules Cycle & Motor Co. Ltd.

T.C. H-4397

నేడు భారతదేశంలో తయారవుతున్న అత్యధిక పోషకశక్తిగల రసాయనిక ఎరువు

coromandel gromor

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

అన్ని రకముల భూములకు ఉపయోగపడు ఈ రసాయనిక ఎరువు ఆంధ్రప్రదేశ్‌లో విరివిగా లభిస్తున్నది



ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ వారు లోగడ "పరిచయ పత్రకం"లో సరఫరా చేసిన అమోనియం ఫాస్ఫేట్ వాడి, ఎక్కువ పంటలను పొందారు. ఇప్పుడు విశాఖపట్నంలో కోరమాండల్ ఫెర్టిలైజర్స్‌వారి ఫ్యాక్టరీలో తయారవుతున్న— అత్యధిక పోషకశక్తిగల గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0— ప్రతి బస్తాలోను 40 శాతం అదనపు పోషక పదార్థములు గలిగియున్నది.

ఈ బోర్డును ప్రదర్శించు డిస్ట్రిబ్యూటర్ల వద్ద రైతులకు కావలసిన గ్రోమోర్ ఎరువులు దొరుకును.

coromandel gromor — కోరమాండల్ గ్రోమోర్ ఎరువులు

coromandel gromor

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్,
సికింద్రాబాద్, ఆంధ్రప్రదేశ్.



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Narla Venkateswara Rao,